TIMES OF VARTHA (02-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/2/2025 6:12 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 02 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 268 పేజీలు 09 వెల : 6/-




## ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రానికి

# కాంగ్రెసే విలన్

**మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల పై మాజీ మంత్రి మండిపడ్డారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ గురించి కామెంట్ చేసేటోళ్లకు బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఓ చెంపపెట్టు అని, కేసీఆర్ నోట రేవంత్ మాట రాలేదనే అక్కసులో ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ అంటే రేవంత్ ఒక్కడేనన్న భ్రమలో ఉన్నాడని, రేవంత్ కు కాంగ్రెస్ పార్టీ కన్నా వ్యక్తిగత ప్రచారమే ఎక్కువని, పోరాడి సాధించుకున్న తెలంగాణ పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదన్నారు. ఆనాడు తెలంగాణ ఇచ్చింది ప్రేమతో కాదని, భయంతో అని, సొంత పార్టీ ఎమ్మెల్యేలే రేవంత్ పేరు మర్చిపోతున్నారని, ఒక్క మంచి పని చేయని రేవంత్ పేరు ప్రజలెందుకు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. రేవంత్ వల్ల బాధించబడ్డ వారే ఆయనను ఓడించేందుకు గుర్తు పెట్టుకుంటారని, ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఉద్యమ సమయంలో 359 మందిని కాల్చిన పాపం కాంద్రెస్ ది అని, కేసీఆర్ దీక్ష సమయంలో విద్యార్థుల బలిదానాలకు కాంగ్రెస్ కారణం కాదా అని ప్రశ్నించారు. అందుకు ముమ్మాటికి తెలంగాణకు మెయిన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరునుంచి ఎన్ని కార్లలో ఎంతెంత ధాన్యం కొనుగోలు

మిగతా 9లో..

# కేసీఆర్ మాటలు నమ్మి మోసపోకండి

## సమ్మె ఆలోచన విరమించండి.. ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

- చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ప్రతి నెలా రాష్ట్ర ఆదాయం రూ.18 వేల కోట్లు
- ప్రభుత్వ కనీస వ్యయం రూ.22 వేల కోట్లు

  ఈ మొత్తం అప్పులు, వడ్డీలకే పోతుంది
- క్లిష్ట సమయంలో సహకరించాలని ప్రజలకు వినతి
- రవీంద్రభారతిలో ఘనంగా మేడే వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సమ్మె ఆలోచన విరమించండి. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. గత పదేండ్లలో ఆర్థిక విధ్వంసం జరిగింది. పంతాలు, పట్టింపులకు పోకండి. ఏవైనా సమస్యలుంటే సంబంధిత మంత్రితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచించండి. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాష్ట్రం సమ్మె వల్ల తీవ్రంగా నష్ట పోనుంది. సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గత సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకు పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ పద్మనాభం లాగా ఆచి తూచి ఖర్చు చేస్తున్నా ప్రతి నెలా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది. గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6.5 వేల కోట్లు పోతోంది. ఉద్యోగుల జీతభత్యాలకు రూ.6 వేల కోట్లు ఖర్చువుతోంది. ప్రతి నెలా రూ.22 వేల కోట్లు వస్తే తప్ప ప్రభుత్వ కనీస అవసరాలు తీరవు. మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారు. అప్పుడు చేసిన అప్పులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించేందుకు 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చింది. ఆర్థికంగా రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కొత్త డిమాండ్లు చేసే ముందు ఆలోచించండి. ఏమైనా సమస్యలుంటే కూర్చొని పరిష్కరించుకుందాం" అని సీఎం ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ పదేండ్ల కాలంలో ఎందుకు రూ.8.15 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిందో తెలంగాణ సమాజం అలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోతే కేసీఆర్ కుటుంబానికి పత్రికలు, ఛానెళ్లు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గత సర్కార్ హయాంలో కనీసం ధర్నా చౌక్‌లో నిరసన తెలిపే హక్కు లేకుండా దాన్ని మూసేశారని విమర్శించారు. కేసీఆర్ రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం మూడేండ్లకే కూలిపోయిందని ఆరోపించారు. "ఉట్టి తెగిపడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగి పడదని ఆయన గుర్తుంచుకోవాలి. కపట నాటక సూత్రధారి మళ్లీ బయటకు వచ్చాడు. తెలంగాణ సమాజం ఆయన మాటలు నమ్మి మోసపోవద్దు" అని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.వెయ్యిగా ఉన్న గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నామని చెప్పారు. తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. పేదలకు సన్న బియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత రవాణా, గిగ్ వర్కర్లకు ప్రత్యేక పాలసీ ఇలా అధికారం చేపట్టిన 15 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని వివరించారు. విద్యలో నాణ్యతను పెంచేందుకు అనేక చర్యలు చేపట్టామని సీఎం పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఐటీఐలను ఆడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు (ఏటీసీ)గా మార్చుతున్నామని చెప్పారు. "రాష్ట్రంలోని వంద నియోజక వర్గాల్లో రూ.2,400 కోట్లతో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. ఇంజినీరింగ్ విద్యలో ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు తగిన కోర్సులు లేవు. కాలానుగుణంగా

మిగతా 9లో..

# టాప్‌లేపిన ముంబయి

- 100 పరుగులతో రాజస్థాన్‌పై ఏకపక్ష విజయం
- ముంబయి 217/2, రాజస్థాన్ 117/10



జైపూర్ : ముంబయి ఇండియన్స్‌కు ఎదురు లేదు. గురువారం జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో 100 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఏకపక్ష విజయం సాధించింది. సీజన్లో ఏడో విజయంతో ముంబయి ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోగా.. ఎనిమిదవ పరాజయంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి రాజస్థాన్ రాయల్స్ నిష్క్రమించింది. 218 పరుగుల భారీ ఛేదనలో రాయల్స్ 16.1 ఓవర్లలో 117 పరుగులకే కుప్పకూలింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (13), వైభవ్ సూర్యవంశీ (0) సహా నితీశ్ రానా (9), కెప్టెన్ రియాన్ పరాగ్ (16), ధ్రువ్ జురెల్ (11), షిమ్రోన్ హెట్‌మయర్ (0), శుభమ్ దూబె (15) విఫలమయ్యారు. ముంబయి పేసర్లు ట్రెంట్ బౌల్ట్ (3/28), జశ్‌ప్రీత్ బుమ్రా (2/15), దీపక్ చాహర్ (1/13) సహా స్పిన్నర్ కరణ్ శర్మ (3/23) వికెట్ల వేటలో రెచ్చిపోయారు. క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి రాయల్స్‌ను కోలుకోలేని దెబ్బతీశారు. ఆఖర్లో జోఫ్రా ఆర్చర్ (30, 27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపులతో ముంబయి విజయాన్ని కాస్త ఆలస్యం చేశాడు.

టాప్-4 మెరువగా.. :తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ భారీ స్కోరు సాధించింది. 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. టాప్-4 బ్యాటర్లు దుమ్మురేపటంతో ముంబయి ఇండియన్స్ ఆడుతూ పాడుతూ పరుగులు రాబట్టింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్ (61, 38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు), రోహిత్ శర్మ (53, 36 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధ సెంచరీలతో మెరిశారు. తొలి వికెట్‌కు 116 పరుగులు జోడించిన ఓపెనర్లు భారీ స్కోరుకు గట్టి పునాది వేశారు. రోహిత్ శర్మకు ఆరంభంలోనే డిఆర్ఎస్ రివ్యూతో ఔటయ్యే ప్రమాదం తప్పింది. పవర్‌ప్లేలో 58/0 పరుగులు చేసిన ఓపెనర్లు.. ఫీల్డింగ్ సెటప్ మారినా దూకుడు ఏమాత్రం తగ్గించలేదు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో రియాన్ రికెల్టన్ 29 బంతుల్లోనే సీజన్లో మూడో అర్థ సెంచరీ కొట్టాడు. రోహిత్ శర్మ సైతం సీజన్లో మూడో ఫిఫ్టీ అందుకున్నాడు. తొమ్మిది బౌండరీలు బాదిన రోహిత్ 31 బంతుల్లో అర్థ సెంచరీ చేశాడు. ఓపెనర్లు ఇద్దరూన స్వల్ప విరామంలో వికెట్ కోల్పోయినా.. ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్ వేగం తగ్గలేదు.





# సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి

- గత పాలకుల వైఫల్యం వల్లే కృష్ణా వాటాలో అన్యాయం
- ఏడాదిలో మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ఘటనా స్థలంలో ప్రమాదకర పరిస్థితి : మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తాం.. రెండేండ్ల లో పాలమూరు- రంగారెడ్డిని, ఏడాదిలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కృష్ణా నీటి వాటా కోల్పోయాం.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే నీటి పంపకాల విషయంలో పట్టుబట్టి నీటి పెంపుదల కోసం కసరత్తు చేస్తున్నాం.." అని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రధాన భాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పంప్‌హౌస్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, లిఫ్ట్ -1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పంప్‌హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయడానికి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి ప్రాజెక్టులను సందర్శించినట్టు చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఈ నాలుగు ప్రాజెక్టులను 2026 మార్చి 31 వరకు 100శాతం పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. పాలమూరు %-% రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా

మిగతా 9లో..

## భారత్ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :





నకిలీ ఓట్లను కట్టడి చేయడానికి ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. బోగస ఓట్ల ఏరివేతే లక్ష్యంగా మూడు విధానాలను కమిషన్ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు వేచి చూడకుండా.. ఆర్‌జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారు" అని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

**క్రియేట్ ఇన్ ఇండియా.. క్రియేట్ ఫర్ వరల్డ్**

**వేవ్స్ సదస్సులో ప్రధాని మోదీ ఆకాంక్ష**



ముంబై : ప్రపంచ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్ మారనుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ముంబైలో నాలుగు రోజుల పాటు జరగనున్న వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్(వేవ్స్)ను ఆయన గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. సినీ నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, సంగీతం, ప్రత్యక్ష సంగీత కచేరీలకు వేవ్స్ వేదికకానుంది. 100కు పైగా దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. వినోదరంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ సదస్సును ఏర్పాటు చేయగా.. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ దిగ్గజాలు షారుఖ్‌ఖాన్, ఆమీర్‌ఖాన్, అక్షయ్‌కుమార్, హేమమాలిని, దీపిక పదుకొనే,

మిగతా 9లో..

TIMES OF VARTHA (02-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/2/2025 6:12 AM Page 2



## సీఎస్ ను కలిసిన గడుగు గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణా రావును రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్ వెళ్లిన గడుగు గంగాధర్ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తో పాటు భవానీ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ గోవింద్ ఉన్నారు.

## జర్నలిస్టుల సేవలు అభినందనీయం

### నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. ప్రతి యేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ నారాయణ ప్రారంభించారు. జిల్లాలో ఎండలు మండుతున్నాయని,వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలువునిచ్చారు.మైనర్ డ్రైవింగ్ పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ ఉంటాయని,పేరెంట్స్ తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.మైనర్ లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఏసీపీని సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు అంతడుపుల రామకృష్ణ,బైరి శేఖర్,క్లబ్ కమిటీ సభ్యులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించకపోతె నష్టపోతారు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం వల్లభాపూర్ మెట్పల్లి, గ్రామంలో, పశువైద్యులు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిత్వహించి ,పశువులకు ఈ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధి డాక్టర్ కిరణ్ దేశపాండే మాట్లాడుతూ,పశు వైద్య,పశువర్ధక శాఖ ఆధ్వర్యములో గాలికుంటు. నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తుందని .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమ న్వయముతో నిర్వహించే ఈ గాలికుంటు నివారణ టీకాలను, పశువులు కలిగిన ప్రతి పాడి రైతు వినియోగించుకోవాలని అన్నారు. నివారణ టీకాలు వేయించకపోతే పశువులు పునరోత్పత్తి సామర్థ్యం తగ్గి,అనారోగ్యబారినపడి పాలత్పత్తి తగ్గి,పాడి వ్యాపారి నష్ట పోతారని,పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ తో పాటు, టీ వినిత వి ఎల్ వో. ఆర్ కళ్యాణి జె వి ఓ, అహ్మద్ పాషా వి ఏ, గంగాధర్, శ్యామల, పుష్ప, గోపాల మిత్రులు,పశువులు కలిగిన రైతులు పాల్గొన్నారు.

## దడువాయి యూనియన్ (ఐఎన్టిఐఎస్సి) మేడే జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మే డే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రద్ధా నంద్ గంజ్ దడువాయు యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐఎన్టియుసి నాయకులు మల్యాల గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మే డే జెండాను భూపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దడువాయి కార్మికుల సమస్యలను ఐ ఎన్ టి యు సి నాయకులు మల్యాల గోవర్ధన్, యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దడువాయి కార్మికులకు 65 ఏళ్ల వయోపరిమితి అంశాన్ని తొలగించాలని కోరారు. మార్కెట్ యార్డులో కార్మిక సంక్షేమ భవానికి గతంలో కేటాయించిన 50 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, నాయకులు అశోక్, ప్రవీణ్, ఉమేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మే డే స్ఫూర్తితో శ్రమ దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ఐఎఫ్టియు నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139వ మే డే సందర్భంగా నిజామాబాద్ నగరంలో శ్రద్ధానంద్ గంజ్ లో నైట్ కూరగాయల హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, రిక్షా పుల్లర్స్ అండ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, గాంధీ గంజ్ లో ముల్లె హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో ఆయా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ద్వారకానగర్ ఐఎఫ్టియు కార్యాలయం ముందు భారత కార్మిక సంఘాల సమాఖ్య నగర కార్యదర్శి ఎం. శివ కుమార్ ఇఫ్టు మే డే జెండాలను ఎగరవేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయ కుడు శివకుమార్, మచ్చ మోహన్, రైస్, రాజు మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని గుర్తు చేశారు. ఎర్రజెండా వెలుగులో ప్రపం చంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగా యని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకు న్నారని తెలిపారు. బ్రిటిష్ కాలం నాటి నుంచి ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న అనేక ప్రజా, కార్మిక చట్టాలను నేడు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తుంగ లో తొక్కుతున్నదని, బహుళ జాతి సంస్థలకు, కార్పొరేట్లు అదాని, అంబానీలకు దేశ సంపదను కట్టబెట్టడమే కాక, అనేక రాయితీలు ఇచ్చి కార్పోరేట్ లను అందలంలోకి ఎక్కించిందని, అది భారత దేశ కార్మికుల, ప్రజల శ్రమ దోపిడి వలనే లక్షల కోట్లు సంపాదించారని విమర్శించారు. ఒకవైపు శ్రమ దోపిడి చేస్తూనే మరో వైపు ప్రజలపై తీవ్రమైన పన్నుల భారాన్ని మోపిందని ఏద్దేవా చేశారు.

పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మోడీ ప్రభుత్వం 12 గంటలకు పెంచిందని, ఇది బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడేదే తప్ప కార్మిక వర్గానికి, పేద ప్రజలకు ఉపయోగపడేది కాదన్నారు. దేశభక్తి ముసుగులో మెజారిటీ ప్రజలను రెచ్చగొట్టి మైనారిటీ ప్రజలపై దాడులకు పుసిగొల్పుతున్నదని దుయ్యబట్టారు. చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నగర కార్య దర్శి నీలం సాయిబాబా, రమేష్, సత్యం, జన్నారపు రాజేశ్వర్, ఇఫ్టు నాయకులు గంగాధర్, రమేష్, వకీలు, హమైద్, ఇమ్రాన్, సురేష్, విజయ్, దాసు, శ్రీనివాస్, మల్లేష్, బీరయ్య, అక్లాఫ్, రసూల్, శంకర్, పెరోజ్ తదితదిరులు పాల్గొన్నారు.

## జన గణనతో పాటు కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

1931 తర్వాత జన గణనతో పాటు కుల గణన జరగడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో నిఖిల్ సాయి చౌరస్తాలో నిర్వహించిన ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోది చిత్రపటానికి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చిత్రపటానికి, ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశ జనగననతో పాటు కులగనన చేయాలనీ ఒక చరిత్రత్మక నిర్ణయాన్ని కేంద్ర మంత్రి మండలి తీసుకోవడం దేశ ప్రజలందరు హర్షించదగ్గ విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగనన, కులగనన ఆధారంగా దేశంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. దేశ భద్రత విషయంలో ఈ దేశ పౌరులు ఎంతమంది, ప్రక్క దేశాలైన పాకిస్తాన్, బాంగ్లాదేశ్ వివిధ దేశాల నుండి వచ్చిన అక్రమ చొరబాటుదార్లు, రోహింగ్యలు ఎవరనేది పూర్తి లెక్కలు తెలుతాయి అని అన్నారు. కేంద్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయానికి దేశ ప్రజలు, మేధావులు అందరు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం ఈ విజయం మాదే అంటు గొప్పలు చెప్పుకునే సిగ్గు మాలిన పని చేస్తుంది అన్నారు. దేశాన్ని 60 ఏళ్ళు కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఎందుకు దేశమంతట కులగనన నిర్వహించలేదని ప్రశ్నించారు. దీనికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణలో నిర్వహించిన కులగనన ఒక తప్పుల తడక అని అన్నారు. ఒక సామజిక వర్గాన్ని సంతృప్తి పరిచి బీసీలకు అన్యాయం చేసారన్నారు. తెలంగాణాలో నిర్వహించిన కులగనన చెత్త బుట్టలో వేయడానికే ఉపయోగ పడుతుందని, కాంగ్రెస్ నాయకులే దాన్ని తగలపెట్టిన విషయాన్నీ గుర్తు చేసారు. దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహించే జనగనన, కులగనన పరదర్శకంగా ఉంటుందని, దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేల అందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా, అందరికి సమాన హక్కులు, రిజర్వేషన్స్ అందించడానికి ఇది ఒక మైలు రాయిలగా ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కుల రక్షణ కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

### ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

139వ మేడే సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్, మున్సిపల్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి మే డే జెండా ఆవిష్కరణ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్ మాట్లాడుతూ పనిగంటల తగ్గింపు, మెరుగైన జీవనం కోసం 1886లో అమెరికాలోని చికాగో కార్మికుల పోరాటం, 8మంది అమరుల త్యాగాలతో ప్రపంచ కార్మిక దినం మే డే అవతరించిందన్నారు. ప్రపంచ అభివృద్ధిలో అడుగడుగునా శ్రామికుల త్యాగమే ఉందన్నారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. 139వ మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న జిల్లా నాయకులు కిరణ్, రవి, విటల్, లింగం, నాయకులు రాజేశ్వర్ గోవర్ధన్, రాము, సుజాత, యాదమ్మ, శైలజ, శంకర్, శాంతి కుమార్, విజయ్, శివకుమార్, హన్మండ్లు, నవీన్, రాజు, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా వివిధ ప్రజాసంఘాల నాయకులు గంగాధర్, లింగం, తిరుపతి, నీలా, వెంకటి, నర్సింగరావు, ఇమానుద్దీన్, ప్రవీణ్, రమేష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన వేసవి జిపిఎల్ ప్రీమియర్ లీగ్

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి

గాంధారి మండల కేంద్రంలో గురువారం రోజు వేసవి జిపిఎల్ లీగ్ క్రికెట్ ప్రారంభం అయినట్లు గాంధారి క్రికెట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈమధ్య యువకులు పబ్జి ఆన్లైన్ మద్యానికి బానిస మత్తులో తుగుతూ ఏం చేస్తున్నారు తెలియని పరిస్థితి నెలకొంది. వినూత్న ప్రయత్నంగా గత నాలుగు సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన గాంధారి క్రికెట్ క్లబ్ సమక్షంలో జట్టులోని ప్రతి ఒక్కరూ రెండు వందల రూపాయలు చొప్పున జమ చేసుకొని వారికి వారే ఫైనల్ చేరిన వారికి అందరి వద్ద నుండి వచ్చిన డబ్బును ఒక ట్రోఫీ తీసుకొని వచ్చి గెలిచిన విజేతకు బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా స్థానిక అధికారులు రాజకీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈరోజు మొదటి మ్యాచ్ లో ఎస్.కె ఏ 11 మరియు క్లాసిక్ స్ట్రికెర్స్ ఈ రెండు జట్లు తలపడ్డాయి. ఈ మొదటి మ్యాచ్లో ఎస్ కే 11 టీం విజేతగా నిలిచిందని తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విజేతగా పాటిల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో తూర్పు రాజులు, ఏండ్రియల గోపాల్, దొల్లు సంజీవ్, చాకలి శ్రీనివాస్, బాసీర్, గంగి సంతోష్, నితిన్ పాటిల్, దత్తు గౌడ్, గైరబోయిన గణేష్, దోల్లు సాయిలు, తూర్పు వెంకట రాజులు, మేనేజ్మెంట్ సంతోషగౌడ్, నర్సింలు నిఖిల్,కళ్యాణ్ రాహుల్,భారత్, సాగర్,తదితరులు పాల్గొన్నారు





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
02-05-2025
3

# ప్రపంచ కార్మికులరా ఏకం కండి



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

139వ మేడే సందర్బంగా దుర్గం గ్రామంలో ఆటో స్టాండ్ వద్ద ఎర్ర జెండా ను న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సతీష్ ఆవిష్కరించారు.సందర్బంగా అయినా మాట్లాడుతు..1886 లో అమెరికా దేశం లోని చికాగో నగరంలో 18గంటల పని దినాన్ని 8గంటలకు తగ్గించాలని లక్షలాది కార్మికులు యాజమాన్యలకు వ్యతిరేకంగా సమ్మె ప్రారంభిచారన్నారు.ఈ సమ్మెలో భాగంగా పోలీసుల కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోయారన్నారు. చనిపోయిన కార్మికుల రక్తపు మాడుగుల్లో తడిసిన గుడ్డల్లో నుచ్చె పుట్టిందే ఈ ఎర్రజెండా అన్నారు భారతదేశంలో గత 11ఏళ్ళ కాలంలో మోడీ ప్రభుత్వం దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్ప చేబుతున్నదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి తీవ్ర మైన నష్టం కలిగిస్తుందాన్నారు. కార్మికులకు కనీస వేతనము 26000 ఇవ్వాలన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో కార్మికులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఆమలు చేసి కార్మికుల పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలన్నరు. చికాగో కార్మిక పోరాట స్ఫూర్తి తో కేంద్ర, రాష్ట ప్రభుత్వలా కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపైఉద్యమించాలనన్నారు.ఈ కార్య క్రమం లో పి డి యస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు మోజీ రామ్, గ్రామపంచాయతీ కార్మికులు తుక్కారామ్, సోమ్లా నాయక్ రైతు కూలి సంఘం నాయకులు మల్లేశం, సంతోష్, సుమన్, రాములు, గట్టు, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ మాత,సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం ఆంతాపూర్ తండ లో నూతనంగా నిర్మించిన శ్రీ జగదంబ మాత సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పౌరాదేవి పీఠాదిపతి శ్రీ సంత్ శ్రీ బాబుసింగ్ మహారాజ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం సురేందర్ రెడ్డి , బంజారా సేవాసంఘాం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్ , తండ నాయక్ ,కారిభారి లు, మండల

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో గల సి సి డి పంక్షన్ లో వర్ని, చందూర్, రుద్రూర్ పోతంగల్ మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 147 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా ఆయనలబ్ధిదారుల వివరాలు తెలియజేశారు. వర్ని 30 మంది లబ్ధిదారులకు రూ.30,03,480/.చందూర్ మండలం 16 మంది లబ్ధిదారులకు రూ.16,01,856/. రుద్రూర్ మండలం 51 మంది లబ్ధిదారులకు రూ.51,05,916/. పోతంగల్ మండలం 50మందిలబ్ధిదారులకు రూ.50, 05,800/.మొత్తం 147 లబ్ధిదారులకు రూ 1,47,17,052 మంజూరు అయినట్లు అయిన వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు తోపాటు ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు ఆత్మీయుల వివాహ వేడుకలకు మరియు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , పోచారం శంభు రెడ్డి , డాక్టర్ పోచారం రవీందర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. వారి వెంట కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు, ఉన్నారు.

## మేడిపల్లి శశికాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎన్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గాంధారి మండలం మేడిపల్లి వాస్తవ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ శశికాంత్ రెడ్డి తండ్రి ఏ.రాజి రెడ్డి గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందడం వలన విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. మేడిపల్లి లో వారి ఇంటికి వెళ్లి శశికాంత్ రెడ్డిని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గ నాయకులు,ప్రజాప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డి ఉన్నారు.

## తన వారు కాకపోయినా అంత్యక్రియల బాధ్యతలు





### రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎవరో తెలియదు.. ఎక్కడివారో తెలియదు.. విధి వక్రీకరించడంతో అనాధలుగా మారారు. ఎన్నో అగచాట్ల మధ్య యాచకులుగా కొంతకాలం జీవనాన్ని గడిపారు. వారికి తోచిన సహాయాన్ని అందించి పూటకు ఇంత బువ్వ పెట్టారు తప్ప అక్కున చేర్చుకుని ఆదరించిన వారు కరువయ్యారు. ఎవరికి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిపాలై తుది శ్వాస విడిచి అనాధ శవాలుగా మిగిలిపోయారు. ఇక మిగిలిందల్లా వారి అంతిమయాత్ర, అంత్యక్రియలు. ఇలాంటి అనాధ శవాల విషయం ఆలోచించవలసిన అవసరం లేదు. ఆ అనాధ శవాల పరిస్థితి ప్రజలకు తెలియంది ఏమీ లేదు. దీన్ని కట్ చేస్తే... అలాంటి అనాధ శవాలు తనవారు కాకపోయినా అన్నితామై వారి వారి సాంప్రదాయాల ప్రకారం అంతక్రియలు నిర్వహించి పుణ్యం కట్టుకుంటుంది ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ బృందం. తలకొరివి పెట్టే వాడే కరవయ్యాడు అనే పదాన్ని పక్కనపెట్టి మేమున్నామంటూ సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. భగవంతుడు ఎక్కడో లేడు మన మనుషుల్లోనే ఉన్నారనే నిజాన్ని నిరూపిస్తున్నారు. అందుకే అంటారు కాబోలు... "మానవ రూపంలో వచ్చిన దేవుళ్ళు" అనే కొన్ని సందర్భాలు మనం వినే ఉంటాం. ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ బృందం ఆ కోవకే చెందింది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని జనాలు వారి మానవత్వాన్ని గుర్తించి తలెత్తుకుంటూ చేతులు జోడిస్తున్నారు. అయితే గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రెండు అనాధ శవాలకు వేర్వేరు సాంప్రదాయాలకు ప్రకారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు నేతృత్వంలో ఒకటవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘుపతి సూచనలు, సహకారం మేరకు ఈ బాధ్యతను భుజానవేసుకున్నారు. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని 2 అనాధ శవాలలో నాగారంలోని క్రిస్టియన్ స్మశాన వాటికలో ఓ అనాధ శవానికి క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతిలో అక్కడి దైవ జనులు ప్రార్థనలు చేసి అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. అదేవిధంగా మరోక అనాధ శవానికి సంబంధించి దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో హిందు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ బృందం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సిఐ రఘుపతి,క్రైస్తవ మత గురువులు ప్రత్యక్షంగా వీక్షించడమే కాకుండా అంతక్రియల్లో భాగస్వాములు కావడం విశేషం. ఇంతటి గొప్ప కార్యాన్ని తమ భుజస్కందాలపై వేసుకొని బాధ్యతగా నిర్వర్తిస్తున్న ఇందూరు యువత బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా నాగారంలో జరిగిన క్రైస్తవ ఆచార ప్రకారం అంత్యక్రియలను నిర్వహించిన క్రైస్తవ మత గురువులో సైతం ఇందూరు యువత సేవలను అభినందిస్తూ దేవుడు వారికి సకల సమృద్ధి, మేలులు కలగజేయాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 1వ ఠాణా సి.ఐ రఘుపతి, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోర్లం గ్రామంలో మేడే కార్మికుల దినోత్సవ జండా ఎగరవేసిన గ్రామ కార్మికులు..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బాన్సువాడ గ్రామీణ మండలం బోర్ల గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు, హమాలీ, అటో కార్మికులు, కలసి గ్రామ కార్మికుల అధ్యక్షులు కమ్మరి రాజయ్య జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోర్లం గ్రామ మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెక్కల కష్టాన్ని నమ్ముకుని శ్రమజీవిగా కష్టం చేస్తున్న కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్మికుల శ్రమను గౌరవిద్దాం, కార్మికుల శ్రమను గుర్తిద్దాం, దేశ కార్మికులందరికీ ఎనిమిది గంటల పనిని పనికి తగ్గట్టు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామ కార్మిక నాయకులుకార్మికులు సయ్యద్ సులేమాన్, కాది రెడ్డి, విజయ్, కస్ప సంగమ%ౌ

## బీర్కూర్ మండల కేంద్రంలో జోరుగాపేకాట...

### పట్టించుకోని పోలీస్ అధికారులు..

### గత నాలుగు సంవత్సరాల నుండి ఇదే తంతు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పలుమార్లు వెంకటస్థావురాలపై దాడి చేసిన ఫలితం శూన్యంమహారాష్ట్ర కర్ణాటక నుండి పేకాట ఆడడానికి బీర్కూర్ కి రావడానికి ఇష్టపడుతున్నారు కొంతమంది యువకులు ఒక ముఠాగా ఏర్పడి కేటి రూపంలో లక్షలు లక్షలూ సంపాదించుకొని అమాయక ప్రజానికి నట్టెత్తిన ముంచుతున్నారు .పేకాట ఆడడానికి వచ్చిన వారిలో పైసలు పోతే సైతం వారి దగ్గర ఉన్న బైకులను , సెల్ఫోన్లను తాకట్టు పెట్టుకొని వారికి పదివేలకు 12000 ఇంట్రెస్ట్ తో కలిపి ఇలా అదనపు చార్జీలు వేస్తూ వారికి భారం మోపడంతో వారి బతుకులు అల్ల కోల్లం అవుతున్నాయి. ఇప్పటికే ఈ పేకాట వల్ల చాలామంది చనిపోయిన అధికారులకు చలనం లేకుండా పోయింది. కొంతమంది కేటీ రూపంలో సంపాదించుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి జీవితం సాఫీగా కొనసాగిస్తున్నారు .ప్రతి రోజు పోలీస్ స్టేషన్ ముందర నుండే పేకాట ఆడడానికి మంజీర పరివాహక ప్రాంతాలను స్థావరం ఏర్పరచుకొని వారి పేకాటను దినచర్యగా ప్రతిరోజు కొనసాగిస్తూనే ఉన్నారు. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనారం. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం ఈ పేకాట స్టావారాలపై దృష్టి సాధించి పేకాటను బీర్కూరు మండల కేంద్రంలో ఆపివేయాలని ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## ఘనంగా మే డే సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలోగురువారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికుల కర్షకులు కలిసి సిపిఎం సిఐటియు జెండాను ఎగరవేయడం జరిగింది ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతి రామ్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. అమెరికాలోని పీకాగో నగరంలో హే మార్కెట్ ప్రాంతంలో ప్రపంచంలో జరిగిన సమ్మె సందర్భంగా అక్కడ కార్మిక యాజమాన్యలు జరిపిన బాంబు దాడిలో తుపాకుల కాల్పులు అనేకమంది పోరాట యోధులు చనిపోయారని రక్తంతో తడిసిన గుడ్డని ఎర్రజెండగా ఆవిర్భావించిందని అన్నారు. ఆ రోజు నుంచి కార్మికుల కర్షకుల వైపున నిలిచి ఈరోజు వరకు పోరాడుతూనే ఉందని అన్నారు. కార్మికులకు జీతాలు పెరగాలన్న కొత్త ఉద్యోగాలు రావాలన్న కర్షకులకు భూములు రావాలన్నా చెట్టు బాటు ధరలు కావాలన్నా పాలకుల మేడలు వంచి హక్కులు సాధించుకోవడం కోసం పోరాడుతుందని అన్నారు. అటువంటి పార్టీ సంఘాలకు కార్మికులు కర్షకులు కలిసి పార్టీకి వెళ్ళు దన్నుగా నిలబడాలని కోరారు.ఆరోజు జరిగిన పని గంటలు తగ్గించాలని పోరాటం ఈరోజు వరకు చరిత్రలో నిలిచిపోయిందన్నారు 8 గంటల పని సాధించుకోవడం కోసం అనేకమంది కార్మికులు కర్షకులు పోరాట నాయకులు తమ ప్రాణాలకు ఫణంగా పెట్టారని అందుకనే మేడెను పండగ రోజు లాగా హక్కులు సాధించుకున్న రోజు లాగా ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాన పల్లె వాడవాడనా ఎర్రజెండాను ఎదిరించాలని అన్నారు. వారం రోజులపాటు ఎర్రజెండా వారోత్సంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సరాబ్ కిషన్ రావు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ శాఖ కార్యదర్శి ఉప్పల సాయిలు వసంతరావు మధు రామవ్వ డాక్కయ్య సాయిలు భూపతి సాయవ్వ కార్మికులు కర్షకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/2/2025 6:12 AM Page 4



# రాహుల్ గాంధీ ఆలోచనను అనుసరించిన కేంద్ర ప్రభుత్వం

**కేంద్రం పై ఒత్తిడి తెచ్చిన ఘనత**

**రాహుల్ గాంధీకే దక్కుతుంది**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు**

**మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




రాహుల్ గాంధీ ఆలోచనను అనుసరించిన కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన ప్రకటించిందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జనగణనలో భాగంగా కుల గణన కూడా చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తీరు అభినందనియమని, దేశంలో కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం అనేది ప్రజల పక్షాన 5 సంవత్సరాలు నిరంతరం కేంద్రం పై ఒత్తిడి తెచ్చిన నాయకులు రాహుల్ గాంధీకే ఈ ఘనత దక్కుతుందని అన్నారు. దేశంలో ఎవరి వాట ఎంతనో వారు తీసుకోవాలని ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ, సంపన్నుల కంటే పేదవారి కోసం ఎక్కువ ఆలోచన ఉన్న వ్యక్తి రాహుల్ గాంధీ, దేశ స్వాతంత్ర్యంలో ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా దేశంలో కులగణన జరుగుతేనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. కులగణన చేసే ప్రక్రియలో అన్ని వర్గాల వారి ఆలోచన తీసుకొని దానికి అన్ని రకాలుగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాది మంది నిర్ణయాలు తీసుకొని కులగణనా చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, అందుకే రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణను రోల్ మోడల్ గా తీసుకోవాలని చెప్పడం జరిగిందనీ, దేశానికే రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా చేసిన రేవంత్ రెడీకి సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నమ్మనారు. కానీ రాహుల్ గాంధీ కులగణన చేయాలని అన్నప్పుడు చాలా మంది బీజేపీ నాయకులూ కులగణన అవసరం లేదన్నారని, ఓబీసీ ల హక్కుల గురించి వారికి జరుగుతున్న అన్యాయాల గురించి తెలియని కేవలం పేరుకే ఓబీసీగా ఉంది గోల్డెన్ స్పూన్ లో పుట్టిన స్థానిక పార్లమెంటు సభ్యులు అరవింద్ ఇప్పుడు మొఖం ఎక్కడ పెట్టుకుంటాడని ప్రశ్నించారు. దేశం మొత్తం కులగణన జరగాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కచ్చితంగా కులగణనా చేసి తీరుతామని చెప్పిన రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సహచర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కులగణన పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణా రోల్ మోడల్ గా తీసుకోవాలని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందనీ, దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది రాహుల్ గాంధీ, దేశ ప్రజల విజయమని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఆలోచన సరళితో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర.. తాహెర్ ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆయన ఆలోచన సరళితో దేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. అందులో భాగంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఎవరు ఏమనుకున్నా తెలంగాణలో కులగణన చేసి తీరుతామని రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రులు కులగణన పూర్తి చేశారన్నారు. దాని ఆధారంగా దేశంలో కులగణన చేయాలని, రాహుల్ గాంధీ ఆలోచన గుర్తించి కులగణనా అవసరమని భావించి దేశం మొత్తం కులగనానా చేయాలని కేంద్రం ప్రకటించడం నిజంగా రాహుల్ గాంధీ విజయమని అన్నారు. రాహుల్ గాంధీ మాటలను కేవలం ఎన్నికల కొరకు అని ఎగతాలో చేశారు కానీ ఆయన మాటల ప్రకారమే దేశం మొత్తం కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించిందని, కామారెడ్డి డిక్లరేషన్ ఆధారంగా కులగణన చేస్తామని అన్నప్పుడు అందరూ నవ్వినారు కానీ ఇప్పుడు రాష్ట్రంలో విజయవంతనగ్ కులగణన అమలు అయిన తీరు అందరూ అభినందిస్తున్నారని అన్నారు. దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది కాంగ్రెస్ విజయని, తెలంగాణను దేశ మొత్తం రోల్ మోడల్ చూసే విధంగా చేసిన రేవంత్ రెడ్డికి, ఆయన సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, సాయి కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో నారాయణ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ

**నయన శ్రీ 587, నిఖిల 580, స్పూర్తిక 577 మార్కులు**

**అభినందించిన నారాయణ యాజమాన్యం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

2024 - 25 సంవత్సర 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. తాజాగా వెలువడిన ఎస్ఎస్సి ఫలితాలలో సుభాష్ నగర్ లోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థుల్లో బి. నయనశ్రీ 587 మార్కులు సాధించగా ఎన్. నిఖిల 580 మార్కులు, కే. స్పూర్తిక 557 మార్కులు సాధించింది. అంతేకాకుండా పాఠశాల నుంచి మొత్తం 29 మంది విద్యార్థులు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షకు హాజరు కాగా అందులో నుంచి ఇద్దరు విద్యార్థులు 580 కి పైగా మార్పులు సాధించారు. అదేవిధంగా నలుగురు 570 కి పైగా, ముగ్గురు 560 కి పైగా, 16 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించడం గమనార్హం. ఇక మిగిలిన నలుగురు విద్యార్థులు ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని నిజామాబాద్ ఏజీఎం శివాజీ పాటిల్ వెల్లడించారు. అదేవిధంగా నారాయణ పాఠశాల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్ ఉత్తీర్ణులై రికార్డు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం వెనుక సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే సంవత్సరం ఇదే స్పూర్తితో ఇంతకుమించిన అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకై పోరాడుదాం..

**పుట్ట వరదయ్య...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణంలో ప్రపంచ కార్మిక దినోత్సవం గురువారం ఇఫ్టూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు వరదయ్య ఎర్రజెండా ఎగురవేశారు.అమర వీరుల పోరాట స్పూర్తి తో కార్మిక దినోత్సవం ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కోడ్ లు గా మార్చి కార్మికులకు ద్రోహం చేసారని అన్నారు.కార్మికుల రక్తపు మడుగులో నుండి పుట్టిందే ఎర్రజెండా అని కార్మిక వర్గాల పోరాట చిహ్నంగా ఎర్రజెండాను మేడే రోజున ప్రపంచ వ్యాప్తంగా ఎగరవేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి టీ. సాయిలు, కల్లు గీత కార్మిక సంగం జిల్లా కన్వీనర్ గంగాధర్ గౌడ్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, ఐ ఎఫ్ టి యు ఏరియా నాయకులు, పివై ఎల్ జిల్లా నాయకులు, గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవం.. జండాల ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





మే 1అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సీపీఎం, సిఐటియూ, అఖిల భారత రైతు కూలి సంఘం, ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మే డే ను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు కూలీ సంఘం కార్యాలయం ఎదుట గుమ్మల గంగాధర్, జంలంలో శ్రీపతి మల్లేష్, పోచారంలో కాష రవి,అంబంలో సుదర్శన్ ,ఎడపల్లి జిపి వద్ద జంగం గంగాధర్ జండాను ఎగురవేసి కార్మిక పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ...అమెరికాలోని షికాగోలో 1886లో మే 1 న ప్రారంభించిన కార్మిక పోరాటంలో చాలా మంది కార్మికులు పోలీసుల కాల్పుల్లో మరణించారని అన్నారు. ఈ పోరాటం జరిగి 139 సంవత్సరాలు గడుస్తుందని ఆ ఘటనలో మృతి చెందిన కార్మికుల గుర్తుగా మేడే ను నిర్వహించుకోవడం జరుగుతున్న దన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు. కార్మికుల,కర్షకుల హక్కుల సాధనకు పోరాటమొక్కటే మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు, నారాయణ, సుదర్శన్,గంగమణి, కాశిగొల లింగవ్వ,ఎల్లయ్య రాధ,చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# అందరము కార్మికులమే...

**జిల్లాజడ్జి భరత లక్ష్మీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ కార్మిక శాఖ ద్వారా లభిస్తున్న కార్మిక ప్రయోజనాలను కార్మికలోకం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి. వి. ఎన్ భరత లక్ష్మి విన్నవించారు. మే డే సందర్భంగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదానోపన్యాసం చేశారు. పని చేసే విధానంలో తేడాలున్నాయి కానీ పనిలో తేడాలు లేవని ఆమె పేర్కొన్నారు. అన్ని రకాల కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని కార్మికుల దరికి చేర్చాలని కోరారు. కార్మికులు కష్ట జీవులని వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందాలని ఆమె అన్నారు. అదనపు జిల్లాజడ్జిలు ఆశాలత, హరీష మాట్లాడుతూ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్మిక ప్రయోజనాలే పరమావధిగా పని విధానం కలిగి ఉన్నదని తెలిపారు. కార్మికులకు చట్టసంబంధిత విషయాలలో న్యాయ విజ్ఞానాన్ని అందించడానికి మరింత శ్రామిస్తామని న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ భాస్కర్ రావు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు ప్రసంగిస్తు న్యాయసేవ సంస్థ సామాజిక సేవల్లో తమవంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, సంస్థ పర్యవేక్షకురాలు శైలజ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు సాయిబాబా ఆలయంలో అన్నదానం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో మే 1నుండి 31వరకు నెల రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వరశర్మ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం బోధన్ జడ్జి శేష తల్పసాయి, ఏసీపీ శ్రీనివాస్ లు సాయిబాబా అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర శర్మ వెల్లడించారు.వేసవికాలంలో పేదవారికి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మేనెలలో నెల రోజులపాటు నిర్వహిస్తామన్నారు. ఆకలితో అలమటించే పేదవారికి, వృద్ధులకు అన్నదానం చేయడమనేది తనకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు.మే1నుండి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమాన్ని ఈ నెల 31వరకు నిరంతరాయంగా పేదవారికి,భక్తులకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం పేదలను దృష్టిలో పెట్టుకొని ఎండాకాలంలో నెలరోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీ యమని బోధన్ జడ్జి శేష తల్ప సాయి, ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ విభాగంలో ఘనంగా మేడే సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే సందర్భంగా గురువారం ఏరియాలోని సివిల్ విభాగంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో 139వ మే డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ సివిల్ పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ హాజరు కాగా, కంది శ్రీనివాస్ అరుణ పతాకాన్ని ఆవిష్క రించారు. అనంతరం సుదర్శన్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ, మేడే ఆవశ్యకతను తెలియజేస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణకై సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ శర్మ, సివిల్ పిట్ కమిటీ ఉపాధ్యక్షుడు మర్రి వెంకటేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలమురళి, నోముల శ్రీకాంత్, పిట్ కమిటీ నాయకులు సమియుద్దీన్, పూన్నం, బండి సదానందం, గణపతి, మోతే సురేష్, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పేదింటి విద్యార్థి మెరిసాడు.. తల్లిదండ్రులు మురిసారు..



**పదిలో మండల మొదటి స్థానంలో నిలిచిన ఒడ్డెటి అఖిల్...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా జ్యోతిభా పూలే బాలుర గురుకుల పాఠశాలలో చదివిన పోచారం గ్రామానికి చెందిన ఒడ్డెటి అఖిల్ అనే విద్యార్థి అసాధారణ ప్రతిభ కనబర్చి ఉత్తమ మార్కులు సాధించాడు.600 మార్కులకు గాను 569మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచి పలువురితో ప్రశంసలు అందుకుంటున్నారు.ఈ విద్యార్థికి వచ్చిన మార్కులు చూసి వారికి చదువులు చెప్పిన అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తుండగా.... పేద తల్లిదండ్రులు ఒడ్డెటి సాయిలు,సుజాతలు సంబరపడిపోతున్నారు. పైసా ఖర్చు లేకుండా తమ కుమారుడు మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలతో సత్తా చాటారంటూ వారు ధీమాగా చెబుతున్నారు.ఈ క్రమంలో 10వ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి తమ కుమారుడు పేరు నిలబెట్టాడని అఖిల్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉన్నత స్థానంలో నిలవాలన్నదే తన లక్ష్యమని అఖిల్ పేర్కొన్నాడు.

# ఐయంఎల్ డిపోలో మేడే ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల ఐఎంఎల్, మేడే ఉత్సవాలు ఐయంఎల్ డిపో హమాలి కార్మికుల అధ్యక్షులు దుబాయ్ శ్రీను ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భముగా మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పని దినాన్ని పోరాడి సాధించికున్నదే ఈ మేడే అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతితులుగా కొండ గంగాధర్ హాజరయ్యారు. ఒడ్డడ్ పల్లి గ్రామంలో ఐ ఎఫ్టియు జిల్లా సహాయక కార్యదర్శి దుడ్డు గంగాధర్ కార్మికులతో కలిసి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒక 139వ సంవత్సరాలకితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం వేలాదిమంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను అక్కడి ప్రభుత్వం పరిష్కరించకుండా, కార్మికులపై కాల్పులు జరిపి, వారి ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్త చేశారు. ఎంత అనిచివేసిన ఉవ్వెత్తిన కార్మిక పోరాటాలు ఇంకా ఉధృతం అయినాయని గుర్తు చేశారు, కార్మిక పోరాటాలు గుర్తించి ప్రభుత్వం ఎనిమిది గంటలకు పని దినం తో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు.కార్మిక రక్తపు మడుగులో నుంచి పుట్టిందే ఎర్రజెండాని కార్మిక వర్గపోరాటం ప్రపంచవ్యాప్తంగా ఎర్ర జెండా ఎగురవేస్తామని అన్నారు నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలు కార్మికుల పోరాడి సాధించుకునే హక్కులను కాలరాస్తున్నయని విమర్శించారు. కార్మిక వర్గ పోరాటాలను వృద్ధుతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలను దేశంలో అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టం రద్దుచేసి, నాలుగు రకాలు మార్చి,కార్మికుల తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులక అప్పచెపుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు కనీస వేతనం ఇవ్వాలని ఆయన కేంద్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఐ యం ఎల్ డిపో కార్మికులు, రమేష్ లక్మినారాయణ, శ్రీను, లక్ష్మన్,తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/2/2025 6:12 AM Page 5



# రెపరెపలాడిన ఎర్ర జెండా..



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించి,ఎర్ర జెండాను ఎగురవేయడంతో గురువారం వాడవాడలా ఎర్ర జెండా రెపరెపలాడింది.సింగరేణి ఏరియాలోని అన్ని గనులు విభాగాలు, కార్మిక వాడలు, కార్మిక సంఘాల కార్యాలయలలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజీకేఎస్) ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం వద్ద నిర్వహించిన మే డే వేడుకల్లో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ఎర్రజెండా ఎగరవేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏరియాలోని గనులు విభాగాలలో ఎర్రజెండాను ఎగురవేయగా, పట్టణంలోని యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు ముందుగా తాత్కాలిక చికాగో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం అరుణ పతాకాన్ని ఆవిష్కరించగా, మార్కెట్లోని విటి అబ్రహం స్థూపం వద్ద యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం నుండి మార్కెట్లోని విటి అబ్రహం స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం,పట్టణంలోని కార్మిక అడ్డాలలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఏరియాలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మిక వర్గాన్ని ఏకం చేసి, ప్రపంచ కార్మికుల స్థితిగతులు మార్చిన కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమే మే డే అని మేడే విశిష్టతను వివరించారు.ఎందరో త్యాగాల, పోరాట ఫలితమే నేడు కార్మికుల హక్కులని పేర్కొంటూ, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, పండుగలా మే డే ఉత్సవాలు నిర్వహించాలన్నారు. మే డే స్ఫూర్తితో శ్రమదోపిడి వర్గానికి అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను,కార్పోరేటర్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ, కార్పోరేటర్లకు ఊడిగం చేస్తున్నా పాలకులను గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఏకైక పండుగ మేడే అని, దీనిని సెలవు దినంగా కాకుండా కార్మికులందరూ మే డే ను పండుగగా నిర్వహించినప్పుడే, మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులు సాధించబడతాయని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో మే 20 దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజీకేఎస్, ఏఐటియుసి, సిఐటియు, ఐఎన్టియుసి,హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు తదితర కార్మిక,కర్షక సంఘాలు నాయకులు,కార్యకర్తలు,కార్మి కులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్వాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయం ముందు గురువారం కార్మిక వర్గ పోరాట దినం అయినా మే డే ను సిపిఐ, ఏఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు మే డే జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు కార్మికులు ఎనిమిది గంటల పని దినం కావాలని, పనికి తగ్గ వేతనం చెల్లించాలని, వెట్టి చాకిరిని నిర్మూలించాలని కార్మికులను యంత్రాలగా కాకుండా మనుషులాగా చూడాలని డిమాండ్లతో 1886వ సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో సమ్మె చేస్తున్న కార్మికులపై యజమాన్యాలు పోలీసులతో కార్మికులపై తుపాకీతో కాల్పులు జరపడం వలన ఎంతోమంది అమరులయ్యారని వారి రక్తంతో తడిసిన గుడ్డలతోనే కార్మికులు ఎర్రజెండా ఎగిరేసారని ఆయన తెలిపారు. కార్మిక వర్గ పోరాట ఫలితమే కార్మిక చట్టాలు అమల్లోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను ఖాలరాస్తుందని ఆయన విమర్శించారు. మే డే స్ఫూర్తితో కార్మికుల చట్టాలను కాపాడుట కోసం కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలకు సిద్ధంగా కావాలని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి డి. శంకర్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలు చేస్తేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. పాలకులు మన సమస్యలను పట్టించుకోరని కార్మిక వర్గం ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాస్, శివాజీ, రాజు, కుమార్ దేవాంగ , కమ్మరి రాములు, కొత్త సాయిలు, గంపల సాయిలు,ఒడ్డు సాయిలు, ఓ ల్లెపు గంగాధర్, మొగులయ్య, హనుమాన్లు, కృష్ణ, పోశెట్టి, నాగమణి, రాపర్తి సాయిలు, పుట్టి సాయిలు తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ బస్ డిపోలో ఘనంగా మేడే ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డిపో ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఉద్యోగస్తులు జెండా ఎగరవేసి నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిపో ఎస్ డబ్ల్యూ యు డిపో సెక్రెటరీ కె. మల్లయ్య, రీజినల్ సభ్యులు కుమార్ దేవాంగ, రాష్ట్ర జైంట్ సెక్రెటరీ గోలి లక్ష్మణ్, డిపో ఉద్యోగస్తులు ఎం ఆర్ గౌడ్, ఆఫీస్ ఖదీర్, బిహెచ్ గౌడ్, గోపాల్, వి. సాయిలు, మోహన్, దుర్గయ్య ,డిపో ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## తొర్లికొండ జడ్పిహెచ్ఎస్‌లో సాఫ్ట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

### ప్రారంభించిన జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ మూడెడ్ల శ్రీనివాస్ ప్రారంభించి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్లో ఆటలు వద్దు మైదానంలో క్రీడలు ముద్దు అని తెలియజేస్తూ ఈరోజు జూన్ 6 వరకు ఉదయం, సాయంత్రం ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, మంచి మెలకువలు నేర్చుకొని, రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, సీనియర్ క్రీడాకారులు వినయ్, తిరుపతి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గానుగుబండలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే సంబరాలు

### కార్మికుల పోరాటానికి తొలి మలుపు ఈ మేడే

### నూతన అధ్యక్షులుగా యాదగిరి, ఉపాధ్యక్షులు పోలెపాక రవి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో అంబేద్కర్ నగర్ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు పోలెపాక రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడే సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, కార్మిక కర్షక హక్కులను పుట్టినరోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రిలు, అమలు సంఘాలు, శ్రమ జీవులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేట్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణచేసిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట గ్రామంలో నూతన విగ్రహం ఆవిష్కరణ చేసిన కార్యక్రమంసభ లో బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పింపజేసి రాజ్యాంగంలో పొందుపరిచిన మహనీయుడు దేశంలోనే అనేకమంది మహనీయుల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలే దేశంలో అత్యధిక నెలకొల్పబడ్డాయి అంటే ఆ మహనీయుడు చేసిన సేవలను ప్రతి వర్గాల వారు ఆయన ఆశయాల కోసం ఆయనని అందరూ స్మరించుకోవాలి అని పోచారం శ్రీనివాస్ రెడ్డి సభలో ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీసర్పంచ్ నారాయణ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రోహి త్, మాజీ ఏఎంసి చైర్మన్ నర్సింలు,మాజీ ఎంపీటీసీ ఉద్దెర హన్మాండ్లు, దళిత సంగం నాయకులు బంగారు మైషయ్య, జిల్లా పార్టీ నాయకులు డి. అంజిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, మండల నాయకులు మహమ్మద్ ఎజాస్, పోతురాజు సాయిలు ,మన్నె నాగభూషణం, జోగోళ్ళ మోహన్, గ్రామ అధ్యక్షులు శివయ్య, అంబేద్కర్ గ్రామ కమిటీ సభ్యులు చెట్లూరి పెద్ద సాయిలు, భూమయ్య, బోర్లం అధ్యక్షులు డాక్టర్ సాయిలు, కోనాపూర్ అధ్యక్షులు బేగరి పాపయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు జిల్లా బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా బృందం ఖరారైంది. జిల్లా రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక డీఎస్ఎ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో గల రెజ్లింగ్ హాల్లో ఈ ఎంపిక ప్రక్రియ జరిగింది. సీనియర్ క్రీడాకారుడు అసోసియేషన్ సభ్యుడు ఐ. దేవేందర్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపికలకు జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా బృందం ఈనెల 3న రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్ సాగర్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 రెజ్లింగ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యక్షుడు సుబేదార్ అభినందించారు. క్రీడా స్ఫూర్తిని చాటి మెరుగైన ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించి తిరిగి రావాలన్నారు. ఈ ఎంపికలకు దేవేందర్, వినోద్, హిమబిందు నిర్ణేతలుగా వ్యవహరించారు.

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారుల వివరాలు**

బాలికల విభాగంలో బీ. సోనియా (40 కేజీ),బీ. రోజా (46కేజీ), డి. స్రవంతి (51 కేజీ), పి. స్రవంతి (43 కేజీ), జి. త్రిష (49 కేజీ), బాలుర విభాగంలో టీ. వెంకటేష్ (45 కేజీ), బీ. ప్రవీణ్ (48 కేజీ), బీ. గంగాధర్ (51 కేజీ), బీ. శ్రీకాంత్ (55 కేజీ),పి. జైపాల్ (53 కేజీ), సి. హెచ్. అర్జున్ (57 కేజీ), సి. హెచ్. రాహుల్ (60 కేజీ ).

## తూర్పు గూడెం గ్రామ దేవాలయాన్ని సాంక్షన్ చేసిన ఎండోమెంట్

### ఎండోమెంట్‌కు 10 లక్షలు డిపాజిట్ చేసిన గుజ్జ యుగంధర్ రావు దీపిక

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామానికి శ్రీ కోదండ రామాలయం ఎండోమెంట్ ద్వారా మంజూరు కావడం జరిగింది. ఇట్టి మంజూరు కావడానికి ఎండోమెంట్ కు 10 లక్షల రూపాయల డిపాజిట్ అమౌంటు గా సూర్యాపేట జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు తన సొంత వ్యయం నుంచి డిపాజిట్ చేయడం జరిగింది. ఇట్టి అమౌంట్ ఆధారంగా రాష్ట్ర ఎండోమెంట్ గుడి మొత్తం 50 లక్షల మంజూరు చేయడం జరిగింది. గుడి నిర్మాణ పనులకు టెండరింగ్ కంప్లీట్ అయింది ఇట్టి గుడి నిర్మాణ పనులు రాబోయే రోజుల్లో వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గుడి మంజూరు కావడానికి కృషి చేసినందుకు మా గ్రామం తరపున పార్టీలకు అతీతంగా గుజ్జ దీపిక యుగంధర్ రావు కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోనినేరల్ తాండలో పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని రైతులకు సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్ట రెడ్డి, గంగాధర్, గోపాల మిత్ర రాములు, రమేష్ ప్రసాద్ పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
02-05-2025


# మే డే స్ఫూర్తితో సమ్మె హక్కును కాపాడుకుందాం





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకురానున్న నాలుగు లేబర్ కోడ్ లలో సమ్మె లేకుండా చేసేలా కుట్ర పన్నుతుండగా, చికాగో అమరవీరుల స్ఫూర్తితో సమ్మె హక్కును కాపాడుకుంటామని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు పిలుపునిచ్చారు. 139వ మే డే పురస్కరించుకొని గురువారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులపై ఆయా పిట్ కార్యదర్శులు అరుణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 8గంటల పని కోసం చికాగోలో పలువురు కార్మికులు అమరులయ్యారని, వారి స్ఫూర్తితో పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి, లేబర్ కోడ్ లను వెనక్కు తీసుకునేలా చేస్తామని తెలిపారు. కలిసి మెలిసి ఉండే శ్రామికుల మధ్య కులం, మతం పేరుతో చిచ్చు పెడుతూ, కార్మికులను విడగొట్టాలనీ చూసే వారికి తగిన బుద్ధి చెప్పేలా, తామంతా శ్రామికులం అంటూ, అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని సూచించారు. ప్రతి కార్మికుడు తన వంతు బాధ్యతగా నాటి అమరవీరుల స్ఫూర్తితో ఆందోళనలు, ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మే 20న జరిగే సమ్మె ను విజయవంతం చేసి, నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల తమ నిరసనను రోడ్లపైకి వచ్చి, ర్యాలీలు, ధర్నాల తో తెలుపాలని పిలుపునిచ్చారు. యూనియన్ల జెండా రంగులు వేరైనా, నేడు కార్మికుల చికాగోలో అమరవీరులైన కార్మికుల స్ఫూర్తితో ఎర్రజెండాను ఎగురవేస్తారని, అంతటి ప్రాముఖ్యత ఎర్ర జెండాకు ఉందన్నారు. వేతనాల పెంపుకై ఎర్రజెండా వైపు చూసే కార్మికులను రాజకీయ అధికారం వచ్చేసరికి ఎర్రజెండా వైపు చూడకుండా తాత్కాలిక ప్రలోభాలకు గురిచేస్తూ, ఐదు సంవత్సరాల కాలపరిమితి వరకు తమ చుట్టూ తింపుకుంటూన్న ప్రజా ప్రతినిధుల వైఖరి గమనించాలన్నారు. అనంతరం పట్టణ మార్కెట్లోని అంబేద్కర్ విగ్రహం నుండి మార్కెట్లో ఏరియాలోని యూనియన్ కార్యాలయం వరకు నినాదాలతో పాదయాత్ర చేస్తూ, ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, బ్రాంచ్ కమిటీ, అన్ని గనుల పిట్ కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ గురువారం ప్రకటనలో తెలిపారు. యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎలాంటి తప్ప, తాలు, మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, ఇందు కొరకు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్స్, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్ తదితర వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు నేటికీ 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 149 కేంద్రాలతో 30,516.160 టన్నుల ధాన్యాన్ని 3371 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 8.47 కోట్ల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో గురువారం ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ అరుణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మే డే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## మే 3న నిర్వహించే చలో బస్సు భవన్ కరపత్రాల ఆవిష్కరణ..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్ డబ్ల్యూ యు రాష్ట్ర కార్యదర్శి రాజీ రెడ్డి ఆదేశానుసారం బాన్సువాడ డిపో నందు మే 3 చలో బస్ భవన్ కరపత్రాలను ఆవిష్కరించి న అనంతరం బాన్సువాడ డిపో ఉద్యోగస్తులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి కే. మల్లయ్య, రాష్ట్ర జెంట్ సెక్రెటరీ గోలి లక్ష్మణ్, రీజినల్ నాయకులు కుమార్ దేవాంగ, ఎం.ఆర్. గౌడ్. ఆఫీస్, నసీర్ ,ఖదీర్, డిపో ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## పది ఫలితాలలో శ్రీ సాయి విజ్ఞాన్ ప్రభంజనం

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**




పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో గల శ్రీ సాయి విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో పాఠశాల నుంచి 23 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష రాయగా 23/23 వంద శాతం ఉత్తీర్ణత సాధించరని పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి తెలిపారు. గణితంలో ఏడుగురు విద్యార్థులు నేహా, శ్రీజ, రక్షిత, అంజలి, సంతోష్, జ్ఞానేశ్వర్, వి. రక్షిత వందకు వంద మార్కులు సాధించారు. 95 పైగా 14 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ప్రశంసించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వచ్చిన ప్రతి సందేశాన్ని ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా బోధించారని తద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు రావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## తిరుపతిని దర్శించుకున్న పెద్దపట్లోల శ్రావణి దేవేందర్రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామినీ సుప్రభాత సేవలో దర్శించుకున్న బోర్లం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్దపట్లోలశ్రావణిదేవేందర్రెడ్డి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత సేవలో తన పెళ్లిరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదాలు పొందడం జరిగింది. తాను గత పది సంవత్సరాలుగా తన పెళ్లిరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. నా కుమారుని ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆమె స్వామి వారిని వేడుకున్నారు. స్వామి వారి సుప్రభాత సేవదర్శనంఎంతో సంతోషాన్నిఆనందాన్నిఆహ్లాదాన్ని పంచిందనిశ్రీవారిఆలయంధ్వజస్తంభ దర్శనం మహా అద్భుతం అని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ఆమె స్వామి వారిని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్లోలదేవేందర్ రెడ్డి, పట్లోళ్ల నిశాంత్ రెడ్డి, బి.ప్రశాంత్ రెడ్డి, బసిరెడ్డి అక్షర ,మద్ది మోహన్, శంభు, మా బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా స్వర్గీయ భూలోకం చలపతిరావు 64 జయంతి

### స్నేహ సొసైటీలో పండ్ల పంపిణీ, అన్నదానం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



జిల్లా, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ బాధ్యుడైన స్వర్గీయ భూలోకం చలపతిరావు జయంతిని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నగరంలోని స్నేహ సొసైటీలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజాంబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ జిల్లాలో, రాష్ట్రంలో సైక్లింగ్ క్రీడకు భూలోకం చలపతిరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో చాలామంది సైకిల్ తయారు చేశారని, వారు నేడు మంచి స్థానంలో ఉద్యోగం పొంది ఉన్నారన్నారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు చలపతి రావు 35 సంవత్సరాలు సైక్లింగ్ కు సేవలందించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినారన్నారు. ఆయన ఆశయం ప్రకారము చలపతిరావు కుమారుడు భూలోకం విజయకాంత్ రావు సైకిలింగ్ లో జిల్లాను జిల్లాలో, రాష్ట్రంలో మరింత ముందుకు తీసుకెళ్తున్న సందర్భం గొప్ప విషయమని అన్నారు. అలాగే నిజామాబాద్ ఫైర్ అధికారి పి. నర్సింగరావు మాట్లాడుతూ సైకిల్ క్రీడకు జిల్లాలో మరి రాష్ట్రస్థాయిలో ఎంతో అభివృద్ధికి కృషిచేసి ఎంతోమందిని జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సైకిల్ అంటే చలపతిరావు అని సైక్లింగ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. జిల్లా, రాష్ట్ర కార్యదర్శి బి. విజయకాంత్ రావు మాట్లాడుతూ తండ్రి ఆశయాలను సైక్లింగ్ క్రీడను జిల్లాలో రాష్ట్రంలో ముందుకు తీసుకెళ్లి సైక్లింగ్ క్రీడను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని, మంచి పేరు ప్రతిష్టలు పెంపొందించాలని తన కృషి చేస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, జిల్లా అసోసియేషన్ కోశాధికారి సురేందర్, సి. ఎస్. గంగాధర్, దుర్గా మల్లేష్, వినోద్, ప్రవీణ్, శేఖర్, నరేష్ కుమార్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తిప్పి కొట్టండి

### మేడే సందర్భంగా టియుసిఐ డిమాండ్

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



కార్మిక వర్గం పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాల ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తుంది. మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చబోతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ. ప్రకాష్ కార్మికులకు పిలుపునిచ్చారు. 139 మే డే సందర్భంగా కామారెడ్డి జిల్లా రామారెడ్డిమండలంలో బస్టాండ్ ఎదుట గ్రామపంచాయతీ వర్కర్స్ తో టి యు సి ఐ ఆధ్వర్యంలో అరుణ పథకాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరేజే షన్ కై సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ సామాజిక భద్రతకై జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై పీఎఫ్, ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకే పోరాడాలని వారు అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించిన ప్రభుత్వ బాధ్యత కానీ ఆ బాధ్యత నుండి మరిచిపోయిందని ఒక ప్రక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు రాయితీలు కారు చవుక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. కిషోర్, జిల్లా కోశాధికారి కిషోర్, గ్రామపంచాయతీ వర్కర్స్ గంగరాజు, రాజయ్య, సాయిలు, లక్ష్మణ్, కారోబార్ రాజేందర్, శ్రీధర్, శంకర్, రాజేందర్ నాయక్, కార్మికులు లింబవ, బాలరాజువ్వ , పద్మ, శ్రీరామ్, రాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు

## నూతన సిమెంట్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్స్వాడ మండలం పరిధిలో ఉన్న బీర్కూరు చౌరస్తాలో దళిత నాయకులు మల్లూరు సాయిలు, గున్న సాయిలు సిమెంట్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య, రాజేందర్ రావు పటేల్,మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గైని ప్రవీణ్ కుమార్, నాయకులు గౌడి నర్సింలు, మన్నే చిన్న సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## పదిలో 568 మార్కులు సాధించిన బస్సి అంకిత

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**



గాంధారి మండలంలోని గొల్లడి తాండకు చెందిన బస్సి అంకిత బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షలలో 568 మార్కులు సాధించినట్లు ఆయన తండ్రి జగత్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం చేసి చాలా కష్టపడి తన కూతురు చదివించారని ఆమె ను అత్యున్నత స్థాయికి చేరాలని లక్ష్యం అని, జ్యోతిబా పూలే స్కూల్, కుప్రియాల్ లో చదివించారాని తెలిపారు. తన కూతురు కష్టపడి చదివి అత్యుత్తమ మార్కులు సంపాదించి మా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా ఆమెకు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**



రోడ్డుప్రమాదం లో మహిళ మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ రాజ శేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధి డీకంపల్లి గ్రామానికి చెందిన సాయినాథ్ మరియు అతని భార్య గౌరి వారి యొక్క బైక్ పై బోధన్ బంధువుల అంత్యక్రియల గురించి వెళ్లి, తిరిగి వారి గ్రామానికి వస్తుండగా, మార్గమధ్యలో గొట్టిముక్కల గ్రామం దాటిన తర్వాత బీటీ రోడ్డు మూలమలుపు వద్ద ఎదురుగా ఒక గుర్తు లేని వాహనం ఢీకొనగా, సాయినాథ్ భార్య గౌరీ, బండి పైనుంచి కింద పడగ ఆమె పైనుంచి గుర్తుని వాహనం వెళ్ళగా ఆమె తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే డెడ్ బాడీని పోస్టుమార్టం గురించి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని ఇట్టి విషయంపై మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

TIMES OF VARTHA (02-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/2/2025 6:13 AM Page 7



# మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకుందాం..

### కార్మికులందరికి మే డే శుభాకాంక్షలు..

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం లో సీఐటీయూ 22 జెండాలు వివిధ ప్రాంతంలలో కార్మికులు ఘనంగా ఎగరావేశారు. అనంతరం కార్మికులతో ర్యాలీ నిర్వహించారు బాలానగర్ మెయిన్ రోడ్ లో ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మే డే పోరాటం లో అసువులు బాసిన మహనీయుల పోరాటం నీ ప్రతి కార్మికుడు పోరాట స్ఫూర్తి గా తీసుకోని పోరాటాలు నిర్వహించాలని అని అన్నారు. చికాగో నగరం లో అమరులైన అమర వీరులు 8గం. పని విధానం కోసం పోరాడి సాధించిన గొప్ప పోరాటం, మన దేశం లో మోదీ ప్రభుత్వం, 8గం. పని విధానం నీ తీసివేసి 12-16గం. పని విధానం తీసుకు వస్తాం అని చట్టాలు చేస్తున్నారు.

ఈ నిర్ణయానికి వ్యతిరేకం గా కార్మిక లోకం తిరగపడి పోరాటం చేద్దాం అని అన్నారు. అంతే కాదు కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను మారుస్తూ 4లేబర్ కోడ్ లుగా తీసుకు వస్తుంది. ఈ 4లేబర్ కోర్డ్ లు కార్మికులను కట్టు బానిస లుగా చెయ్యడమే అని అన్నారు. యాజమాన్యం లను మరింత దోపిడీ చేస్కోవడం కోసం చట్టాలు తెస్తున్న కేంద్ర ప్రభుత్వం ను నిరసిస్తూ ఈ మే నెల 20 న దేశ వ్యాప్త సమ్మె ఉన్నది. ఈ దేశ వ్యాప్త సమ్మె తో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి, కార్మిక లోకం సమ్మె లో పాల్గొనీ కేంద్ర ప్రభుత్వం కీ బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అమిత్ కేపాసిటర్ కార్యదర్శి మల్లేష్,నిచ్చినో ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కార్యదర్శి యాదవరెడ్డి, ఓల్డ్ బోయినపల్లి సీఐటీయూ నాయకులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్,సబియా, అనిత,చైతన్య, మంజుల, సుమలత, సురేష్, శ్రీనివాస్, వినోద్, సారయ్య, శివాజీ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు..

### సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కార్మికులు, కర్షకుల హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జతేందర్ రెడ్డి అన్నారు. మేడే సందర్భంగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో పార్టీ నాయకులు దమ్మాలపాటి శ్రీను జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జమ్ముల మాట్లాడుతూ 8గంటల పని విధానం కావాలని అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి దిక్సూచి గా మారిందని మేడే అమరవీరుల పోరాటం ఫలితంగానే నేడు ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పనివి అమలులోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను మార్చి తిరిగి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలా తయారు చేసే విధాలనాలను తీసుకువస్తుందన్నారు. సీపీఐ ఎల్లప్పుడూ కార్మిక పక్షాన అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏవూరి రవీంద్ర బాబు, పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున్ రావు, ఏఐకేఎస్ మండల కార్యదర్శి వది వెంకటనర్సయ్య, నాయకులు దమ్మలపాటి శ్రీనివాస్, కోపెల విజయ్, షేక్ చిన్న జాన్, చాట్ల రమేష్, అరికోట్ల భాస్కర్, చాట్ల ఎలియా, ఆనం మాజీ నర్పంచ్ చాట్ల సురేష్, వంది శేఖర్, వంది ప్రభాకర్ తదితరులున్నారు.



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణిలో 35 సంవత్సరాలు పనిచేసి, తమ రక్తాన్ని చెమటగా చేసి, సింగరేణి తల్లికి సిరులు అందించి, సింగరేణి అభివృద్ధికి, దేశానికి వెలుగులు అందించి, సింగరేణి అభివృద్ధికి కృషి చేసి పదవి విరమణ చేసిన సింగరేణి విశ్రాంత కార్మికుల ఎదుర్కొనే సమస్యలను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ లో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి అధికారుల మాదిరిగా విశ్రాంత కార్మికులకు సైతం 25 లక్షల వరకు హెల్త్ కార్డు వైద్య సౌకర్యం కల్పించాలని, గ్రాట్యుటీ సీలింగ్ సైతం అధికారులు మాదిరిగానే 20 లక్షలు చెల్లించాలని, మారుపేర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 11వ వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్ ఏరియాస్ ను వెంటనే చెల్లించాలన్నారు. ఇల్లు లేని కార్మికులకు యాజమాన్యం, ప్రభుత్వం 200 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మేడే స్ఫూర్తితో గత 25 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదలకు జాతీయ కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వం కృషిచేసి, కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, గోపతి లక్ష్మణ్, కార్యదర్శి కే రాజన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి విగ్నేష్, కార్యవర్గ సభ్యులు, నాయకులు సిహెచ్ నారాయణ రాజు, బెనహర్, తొగురు మల్లేష్, కే రమేష్, బత్తుల శివప్రసాద్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో మే డే

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మే డే సందర్భంగా నాగులవంచ గ్రామ శాఖ ల ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం, రామా క్లాత్ స్టోర్ సెంటర్ ,పాత బ్యాంకు సెంటర్, బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో ఘనంగా మేడే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు ,రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి వెంకట నరసయ్య , మదిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి , గ్రామ శాఖ కార్యదర్శులు కందరబోయిన కొండలరావు,రౌతు అప్పారావు, రెండు శాఖల సభ్యులు పార్టీ సానుభూతిపరులు బిల్డింగ్ వర్కర్స్ ఆటో వర్కర్స్ పాల్గొన్నారు.

# కులగణనపై కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉదారిచంద్ర మోహన్ గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. కేంద్రం నిర్ణయంతో బీసీల పోరాటం ఫలించిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా కులగణను చేపట్టాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీలు ధర్నా చేయడం, ఆ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగిందని తెలిపారు. ఇప్పటికైనా సామాజిక రిజర్వేషన్ పై విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42 శాతం, బీహార్ లో 60 శాతం రిజర్వేషన్ లకు కేంద్రం ఆమోదించాలన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన మొదలుపెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఏరియాలోని కాసిపేట 1 గని పై గురువారం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి)139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, సోగాల కన్నయ్య లు ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముందుగా చికాగో అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారికి ఘన నివాళులు అర్పించారు. ఆనాడు 12 గంటలు పని చేయాలని నిర్బంధించి, వెట్టిచాకిరికి, పనికి తగిన వేతనం ఇవ్వకుండా, ఎన్నో ఇబ్బందులు పెడితే, దానికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలు చేసి, పని గంటలు తగ్గించి, పనికి తగిన వేతనం అందేలా ఆ ఉద్యమం ఊపిరి పోసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు సిహెచ్ రాజ్ కుమార్, సంతోష్ పాండే, సంపత్, సర్దార్ లక్ష్మణ్, రాజ్ కుమార్, రోహిత్, రాజ్ కుమార్, ఉడుత రాజ్ కుమార్, రవి లు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న రాంశెట్టి నరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో గురువారం నిర్వహించిన మేడే వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, చేతుల మీదుగా ఏరియాలోని కేకే 5 గనిలో అసిస్టెంట్ చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ అత్యున్నత శ్రమశక్తి అవార్డును అందుకున్నారు. కార్మిక రంగంలో సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం నరేందర్ కు శ్రమశక్తి అవార్డును,జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు తీసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించినందుకు ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ లకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతలు పెంచిందని, కార్మికుల న్యాయమైన హక్కులు, వారి సమస్యల పరిష్కారానికి జనక్ ప్రసాద్ నాయకత్వంలో పాటుపడతానని తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి జగన్నాథ చారి, ఏరియా కార్యదర్శి దొరిశెట్టి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్, సంపత్ బాబు లు, నరేందర్ కు అభినందనలు తెలిపారు.

# పది ఫలితాల్లో బెల్లంపల్లి మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల ప్రభంజనం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లాలోని బెల్లంపల్లి లోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు విజయ దుందుభి మోగించారు. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినీలు అద్భుత ప్రతిభ కనబరిచి, పదవ తరగతి ఫలితాల్లో వరుసగా నాలుగోసారి సైతం 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎండి నీలు మాట్లాడుతూ, ఈసందర్భంగా విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థినీలు అక్షయ 557/600 మార్కులు సాధించగా, సుహైరా 553 మార్కులు, హరిణి 545 మార్కులు, సంజన 536 మార్కులు, రమ్యశ్రీ 534 మార్కులు, భవిత 534 సాధించారని తెలిపారు. అదేవిధంగా 16 మంది విద్యార్థినీలకు 500 పైగా మార్కులు సాధించి, పాఠశాల ఘనతను మరోసారి నిలబెట్టినట్టు తెలియజేశారు. వరుసగా నాలుగోసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థినీలను ఘనంగా సన్మానించి, విద్యార్థినీలకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# కార్మికులందరినీ ఐక్యం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి అనే నినాదంతో కార్మికులందరిని ఐక్యం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా జిల్లాలోని శ్రీరాంపూర్ లో యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన మే డే వేడుకల్లో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని దినాలు ఉండాలని డిమాండ్ చేస్తూ, నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్న సమయంలో అప్పుడున్న ప్రభుత్వం వారిపై కాల్పులు జరపడంతో చనిపోయిన కార్మికులకు గుర్తుగా మేడే ను ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టం నాలుగు కోడ్ లుగా కుదించి, కార్మిక హక్కుల కాలరాయడానికి పార్లమెంట్ లో బిల్లును అమలు చేయడానికి సిద్ధంగా ఉందని, ఇదే గనుక జరిగితే ఎనిమిది గంటల పని దినాలు రద్దుచేసి, 12 నెలలు పని చేయాలని ఆ కోడ్లో ఉందని తెలిపారు. ఇదేవిధంగా కార్మికులకు అన్యాయం జరిగే మరిన్ని కోడ్ లో సైతం అందులో పొందుపరిచారన్నారు. ఎంతో మంది కార్మికుల ప్రాణ త్యాగాల వల్ల వచ్చిన ఎనిమిది గంటల పని దినం అనే హక్కును రక్షించుకోవడానికి, కార్మిక చట్టాలను కాలరాయకుండా సంరక్షించుకోవడానికి మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, మిడువెల్లి శ్రీనివాస్, శ్రీపతి బానేష్, కేసిపెద్ది శ్రీనివాస్, తుమ్మల కృష్ణారెడ్డి, తోడే సుధాకర్, సైల శ్రీనివాస్, పేరుక సదానందం, సిరికొండ శ్రీనివాస్, లింగమూర్తి, రమేష్, సందీప్, రాజయ్య లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని తిరుమలపురం గ్రామానికి చెందిన బండి సైదులు- ఉష దంపతుల కుమార్తె ప్రగతి - వీరబాబు వివాహానికి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లోరిటైర్ హెడ్మాస్టర్ అలవాల జనార్ధన్, నేరడ మాజీ ఉప సర్పంచ్ దాసరి గోపి, నేరడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిని నాగేశ్వరావు, తిరుమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య, బీసీ సంఘం ఓయూ ఇంచార్జి గోదా రవీంద్ర, సైదులు, రామారావు, రామకృష్ణ,లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
02-05-2025


## ప్రజలందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు..

### జి.ఎచ్.ఎం.సి పారిశుధ్య కార్మికులను సత్కరించిన వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి పారిశుధ్య కార్మికులను శాలువతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచం నలుమూలలా తమ రెక్కల కష్టంతో పనిచేసే కార్మికులందరు ఏకమై పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి, శ్రామిక వర్గానికి దూరమైన హక్కులను సాధించుకున్న మేడే రోజున కార్మికులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, యాదగిరి, రాజేందర్, నాగేష్ గౌడ్, మజర్, సాగర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## అమరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు నిర్మిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధాలనలపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ పార్టీ చింతకాని మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు అన్నారు. మేడే సందర్భంగా చింతకాని సీపీఐ మండలపార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యు లు ఏవూరి రవీంద్రబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సదర్భంగా జరిగిన సభలో పావులూరి మల్లిఖార్జున రావు జిల్లా కమిటీ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంభించేందుకు కుట్ర పనున్నుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళలు, పేద మధ్యతరగతి ప్రజల మీద దాడులు పెరిగి ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు. మేడే అమరవీరులు సాధించిన 8గంటల వని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటలు పనిచేయాలని కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచివుడి రవి, పార్టీ మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొల్లి రవి, సింగారపు సత్యనారాయణ, అవులూరి రామిరెడ్డి, జానకిరామ్, చలమల అనిల్, పావులూరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు..

### కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

### ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోయింది.. కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హైదర్ నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఏం ఏ.ఖదీర్..ఖలీమ్ భాయ్.. ఆసిఫ్, బాబా ఖలీం, షాజీర్ , యాసిన్ అహ్మద్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు విసిగెత్తిపోతున్నారని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోయిందని.. గత 10 ఏళ్ల లో కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప ఒక్క మంచి కార్యక్రమం పూనుకున్నది లేదని అందుకనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి చెందుతుందని ఆశాభావంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు..

## మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజక వర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడే వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా క్యాంపు కార్యాలయంలోజిహెచ్ఎంసి కార్మికులకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అనంతరం కెపిహెచ్బి లోని భవన నిర్మాణ కార్మిక సంఘం వారు ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒక కార్మికుడిగా ఎవరికి ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తా అని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని అలాగే తాను ఒక కార్మికుడుగానే ఈ స్థాయికి ఎదిగానని గుర్తు చేశారు.

## భవిష్యత్తులో కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకే

# కార్మిక చట్టాల రద్దు..

- పరిశ్రమలు, పెద్ద వ్యాపారస్తుల లబ్ధి కోసమే అంతర్ రాష్ట్ర కార్మిక చట్టాల ఉల్లంఘన..
- బీహార్ ఒరిస్సా బెంగాల్ యూపీ ఆంధ్ర రాష్ట్రాల కార్మికులను తెలంగాణకు చేరవేసే ముఖద్దం వ్యవస్థ పై చర్యలు చేపట్టాలి
- ప్రతి కార్మికుడికి యాజమాన్యాలు ఈఎస్ఐ, పిఎఫ్, ఆరోగ్య భద్రత, కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి.
- సిపిఐ రాష్ట్ర నాయకులు, యాదాద్రి జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎం బి ఇమ్రాన్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో, వ్యాపార సముదాయాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాల్సిన లేబర్ కార్మిక శాఖ అధికారులు ఉత్సాహ విగ్రహాలుగా వ్యవహరించడంతో కార్మికులు నష్టపోతున్నారని సిపిఐ రాష్ట్ర నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐటి యుసి ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, గోరేటి రాములు ఆరోపించారు. ప్రపంచ కార్మిక పోరాట దినం 139వ మే డే ను యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఘనంగా గురువారం నిర్వహించారు. మే డే పోరాట చరిత్రను కార్మికుల కోసం నిర్వహించిన పోరాటాలను వారు కార్మికులకు వివరించారు. 139వ మే డే కు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మే 20 న దేశవ్యాప్తంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెను కార్మికులందరూ సందర్భంగా కావాలని పిలుపునిచ్చారు. నాటి ప్రభుత్వాలు కార్మికుల పరిరక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం ఏర్పాటుచేసిన 44 చట్టాలను కేంద్రంలోని హత్య జంట పార్టీ ప్రభుత్వం రద్దుచేసి, బడ పారిశ్రామికవేత్తలకు, వ్యాపారస్తులకు, మిల్లర్లకు, బూర్జువా వర్గాలకు లబ్ధి చేకూర్చేందుకు 29 చట్టాలను ప్రవేశ పెట్టడంతో, కార్మికులు చట్టపరంగా పొందాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్, ఐడి కార్డులు, ఆరోగ్య భద్రత సౌకర్యాలు, పొందలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. అంతేకాక బీహార్ ఒరిస్సా ఝూరండ్ ఉత్తర ప్రదేశ్ బెంగాల్ రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి అంతర్రాష్ట్ర కార్య చట్టాలను ఉల్లంఘించి ముఖద్దం వ్యవస్థ ద్వారా వేలాది మంది కార్మికులను తెలంగాణ రాష్ట్రానికి దిగుమతి చేసుకొని చట్ట వ్యతిరేకంగా పనులు చేపట్టడంతో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక కార్మికులకు ఉపాధి దొరకక పస్తులై జీవించాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలో పనిచేసేందుకు ముఖద్దం వేస్తు ధర వస్తున్న కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం వారికి మాస్టర్ రూల్ గాని, ఎస్పై పిఎఫ్ సౌకర్యాలు గాని, ఆరోగ్య భద్రత కింద వారు పొందాల్సిన సౌకర్యాలు గాని ఇవ్వకుండా తప్పించుకోవడం, ఇతర రాష్ట్రాల ముఖద్దంలు తెలంగాణ రాష్ట్రానికి దిగుమతి చేస్తున్న కార్మికుల వివరాలను సంబంధిత అధికారులకు, ఆయా పోలీసులకు, కార్మిక శాఖ అధికారుల వద్ద వారి వివరాలు లేకపోవడంతో కార్మిక వ్యవస్థ ఎటు పోతుందో తెలియక లేబర్ అధికారులు కార్యాలయాల్లో లక్షలాది రూపాయల జీతాలు తీసుకుంటూ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని వారు ఆరోపించారు. స్థానిక కార్మికులకు ఉపాధి కల్పన కోసం ఆయా జిల్లా కలెక్టర్లు ముకుంద వ్యవస్థ వ్యవహారాలను సంబంధిత పరిశ్రమలు వ్యాపార సముదాయాలు దుకాణాల యజమణుల నుండి సేకరించి చట్టబద్ధత చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో ఏర్పడిపోయే పరిస్థితులకు ప్రభుత్వ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక చట్టాల ప్రకారము ప్రతి పరిశ్రమలలో, వ్యాపార సముదాయాలలో స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఆయా జిల్లాలలోని కార్మిక శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. అంతర్ రాష్ట్ర కార్మిక చట్టాల కారణంగా, పరుగు రాష్ట్రాల నుండి లక్షలాది గా దిగుమతి అవుతున్న కార్మికుల వివరాలు, ఆధార్ కార్డులు, ఆయా రాష్ట్రాల లేబర్ కమిషనర్ల అనుమతితో తీసుకొచ్చే కార్మికుల ప్రోసిడింగ్ పత్రాలను లేబర్ అధికారులు పరిశీలించకపోతే, స్థానికంగా ఉపాధి కోసం వీక్షిస్తున్న స్థానిక కార్మికులు ఉద్యమాలు చేపటకు ముందే అధికారులు చట్టపరిచే రియల్ చేపట్టి స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేస్తున్నారు. ప్రతి పవిత్ర కార్యాలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఔట్సోర్సింగ్ కార్మికవేస్తను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడంతో ఉద్యోగస్తులు కార్మికులు నష్టపోతున్నారని ఆయన వివరించారు. ప్రతి సంస్థలో అవుట్ సోర్సింగ్ నియామక వ్యవస్థను రద్దుపరిచి, శాశ్వత ప్రాతిపది కన ఉద్యోగ కల్పన చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ ల వ్యవస్థను అమలుచేయడం వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతున్నదని ఆయన హెచ్చరించారు. మే డే సందర్భంగా ఏఐటియుసి జెండా దిమ్మెలు ఉన్నచోట రంగులు వేసి తోరణాలతో అల ంకరించి, ఏఐటీ యూసీ జెండాలను ఆవిష్కరించి, ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించి మేడేను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించామ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ సహాయ కార్యద ర్శులు గనబోయిన వెంకటేష్, కూరేళ్ల మచ్చగిరి, గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పల్లె శ్రీనివాస్, పుట్ట రమేష్, కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ, దాసరి లక్ష్మయ్య, పాపగళ్ల శంకర య్య, ముదిగొండ బస్వయ్య, గౌరవంతల శ్రీనివాస్, పురుగుల రవి, ఎస్. కే మన్సూర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించిన బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతి అని కార్మికుల కు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం కేపీహెచ్ బి కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద మేడ్చల్ జిల్లా ఐఎన్టీయూసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఫణి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ పతాకాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నాటి స్వాతంత్రం నుండి కాంగ్రెస్ పార్టీ పేదల కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిందని కార్మికుల కోసం చేసిందన్నారు. రాష్ట్రంలో హెచ్ఎంటి, ఎన్ ఎఫ్ సి, హెచ్ సి ఎల్, హెచ్ ఏ ఎల్, బి హెచ్ ఈ ఎల్, డి ఆర్ డి ఓ వంటి ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేల మంది కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఉపాధి అవకాశాలను కల్పించిందన్నారు. కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండే సంజీవరెడ్డి పి జనార్దన్ రెడ్డి కార్మిక నేతలుగా మంచి గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, నరసింహారెడ్డి, శంకర్, బచ్చు మల్ళీ, శివ చౌదరి, పి ఆర్ నాయుడు, కోటి ,ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, వెంకటరావు, శివ, సంధ్యారాణి, సరోజినీ, వనజ, వరలక్ష్మి, యమునా, శృతి ,భాగ్యలక్ష్మి, దివ్య, విజయలక్ష్మి, రాజేశ్వరి ,ఆదిలక్ష్మి, అపర్ణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించిన జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా మోతీ నగర్ కూడలి ,ఎర్రగడ్డ రోడ్డు, హైదరాబాదు వద్ద జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని జీహెచ్ ఏం సి, టీజీఎస్ ఆర్టీసీ, వాటర్ వర్క్స్, పోస్టల్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ కార్మికులకు శాలువా వేసి సన్మానించి , రోజు కూలీలకు, ఆటో డ్రైవర్స్ కు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, యువత, సామాజిక సేవ చేస్తున్న పెద్దలు , వీర మహిళలు, కాలనీల ప్రతినిధులైన వారు పెద్ద ఎత్తున హాజరైనారు...

## టియుసిఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా చింతకాని మండల కేంద్రంలో ట్రేడ్ యన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ )కార్మిక సంఘం ఆధ్వర్యంలోమేడే జెండాను టి యు సి ఐ ఖమ్మం ఏరియా నాయకులు ఎం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ చికాగో అమరవీరులు అందించిన ఎర్రని జెండావల్ల ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని అనుభవిస్తున్నారని,కార్మిక హక్కులు,సౌకర్యాలను సాధించుకు న్నారని ఆయన అన్నారు.నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక,దేశద్రోహకర విధానాలపై చికాగో అమరుల పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సమాన పనికి సమాన వేతనంను సాధించేందుకు,ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల సాధనకోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా నాయకులు ఆడెపు కోటేశ్వరరావు, అమర్లపూడి అప్పారావు, ఆదాం, కృష్ణ ప్రసాద్ ,బండి రమణ తదితరులు పాల్గొన్నారు .

## కార్మికుల ఐక్యత అభివృద్ధికి సూచిక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కార్మికుల ఐక్యత దేశ అభివృద్ధికి సూచికని ఐ ఎన్ టి యు సి మండల గౌరవ అధ్యక్షులు తిరుపతి గోవిందరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఐ ఎన్ టి యు సి జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ప్రపంచ కార్మిక దినోత్సవానికి దేశంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ మే డే ను ఘనంగా జరుపుకుంటారని, మేడే దేశంలోని ఒక పండుపండుగల కార్మికులు జరుపుకోవడం సంతోషకరమన్నారు. మండలంలోని పలు కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిపిఐ పార్టీ కార్యాలయాల్లో నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన మేడే పతాకం రెపరెపలాడింది. ఆటో కార్మికులు, భవనిర్మాణ కార్మికులు ఆయా గ్రామాల్లో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ప్రపంచ కార్మిక దినోత్సవ కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, ఐ ఎన్ టి సి నాయకులు మిరియాల నరసింహారావు, తోట వెంకటేశ్వర్లు , చిర్రబోయిన ఆనందరావు, వందరాది హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
02-05-2025


# కెసిఆర్ ది ఫామ్ హౌస్ కాదు... ఫార్మర్ హౌస్

## బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉండేది "ఫామ్ హౌస్" కాదు... రైతు కుటుంబ నేపథ్యంలో ఉన్న ఆయన "ఫార్మర్ హౌస్" అని నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి కేసీఆర్ ను విమర్శించే ప్రతిపక్షాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఔట్ సోర్సింగ్ సీఎం అని, ఆయన తెలంగాణ ప్రొడక్టు కాదు, మ్యాన్ ఫ్యాక్చర్ డిఫెక్టు ఆయనది ఒరిజినల్ కాంగ్రెస్ బ్రాండ్ కాదు, అసలు అడ్రస్ ఆర్ ఎస్ ఎస్, కరెప్ట్ కోసం కాంగ్రెస్ కు షిఫ్ట్ అని ఆయన ధ్వజమెత్తారు. నిజామాబాద్ నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ పరివారం బీజేపీ, ఆయన వ్యవహారం టీడీపీ అని ఎద్దేవా చేశారు. కరేవంత్ రెడ్డికి చంద్రబాబు మెంటర్, మోడీ ట్రైనింగ్ సెంటర్, రేవంత్ కరుడుగట్టిన తెలంగాణ వ్యతిరేకి, చంద్రబాబు నాయుడుకు రేవంత్ ముద్దుల చిట్టి నాయుడు, బడేబాయ్ మోడీకి ఇష్టమైన చోటేబాయ్, సీఎం కావడానికి రేవంత్ ఆడని అబద్ధం లేదు, చేయని మోసం లేదు.., మోడీ, చంద్రబాబు లకు మొక్కుడు.. ఒరిజినల్ కాంగ్రెస్ నేతలను తొక్కుడు, సీఎం గద్దెనెక్కుడు, చీమలు పెట్టిన పుట్టలోకి దూరిన పాము అని మండిపడ్డారు. ఇటీవల వరంగల్లో జరిగిన పార్టీ రజతోత్సవ సభ చూసి రేవంత్ మైండ్ బ్లాక్ అయిందన్నారు. కాంగ్రెస్ తెలంగాణ విలన్ అన్నందుకే కేసీఆర్ మీద పడి ఏడుస్తున్నవు, మరి సోనియా గాంధీని బలిదేవత అన్నప్పుడు సిగ్గు లేదా అని ప్రశ్నించారు.రేవంత్ కు ఆయన కుటుంబ సౌఖ్యం తప్ప తెలంగాణ ముఖ్యం కాదని, ఆయన సాగిస్తున్న ఇందిరమ్మ రాజ్యంలో హింసపడని వారు లేరని, ఇదీ ఖద్దరు పార్టీ అభినవ ప్రజాపాలన,కాంగ్రెస్ పుణ్యమా అని నా తెలంగాణ విషాద గీతాల వీణ అయిందని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. దీంతో దిక్కుతోచని స్థితిలో సోయిలేకుండా మాట్లాడుతుండని ఆయన విమర్శించారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడమంటే తెలంగాణను మళ్లీ ఆంధ్రాలో కలపడం అన్నారు. అలా కలిపే దమ్ముందా..? గురుకులాల స్కూళ్లు, కాళేశ్వరం నీళ్లు, కళ్యాణలక్ష్మి మంగళ వాయిద్యాలు, మిషన్ భగీరథ మంచినీళు రైతు బంధు, దళిత బంధు పథకాలు, 24గంటల కరెంటు వెలుగులు, పరిశ్రమల సైరన్ మోతలు, పట్టణాలు, పల్లెల ప్రగతి బాటలు, రోజూ నువ్వు కూర్చొనే సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ భవనాలన్నీ కేసీఆర్ ఆనవాళ్లే. దమ్ముంటే చెరిపేయి అని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్యారంటీ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారంటీ లేని పార్టీ కాంగ్రెస్ అని ఆయన వ్యాఖ్యానించారు.

రేవంత్ రెడ్డికి పెట్టడానికి చేతులు రావు కానీ తిట్టడానికి బూతులొస్తాయని ఆయన విమ ర్శించారు. అసలు ఏ పథకం అమలవుతుందో చెప్పాలన్నారు. కేసీఆర్ ను చర్చకు రమ్మనే స్థాయి రేవంత్ కు లేదని ఆయన స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆంధ్రా భజన చేయడంలో ఆరితేరిండని జీవన్ రెడ్డి విమర్శించారు.తెలంగాణ రైతులకు ఆంధ్రోళ్లు వ్యవసాయం చేయడం నేర్పారని పీసీసీ అధ్యక్షుడు మన రైతులను అవమానించిండు. ఇంకా నయం మన గౌడన్నలకు కూడా కల్లు గీయడం ఆంధ్రోళ్లే నేర్పించారనలేదు.రేవంత్ రెడ్డిది టీడీపీ భజన, చంద్రబాబు జపం. తెలంగాణకు స్వాతంత్రం ఇచ్చింది టీడీపీ అంటాడు. తెల్లన్నం తింటుంటే ఎన్టీఆర్ గుర్తుకొస్తున్నడంటున్నాడు. హైటెక్ సిటీ చూస్తే చంద్రబాబు గుర్తుకొస్తున్నడంటున్నాడు. మోడీ, చంద్రబాబు మాట.. రేవంత్ రెడ్డి ఆట. ఎప్పటికైనా అన్నం పెట్టిన కాంగ్రెస్ చేతికి సున్నం పెట్టడం ఖాయం అన్నారు. రేవంత్ ఎప్పటికైనా తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం అని ఆయన హెచ్చరించారు. ఇకనైనా ఆంధ్రా భజన మానుకో, సొల్లు మాటలొద్దు, పాలనపై దృష్టి పెట్టు అని జీవన్ రెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో జెడ్పీ మాజీ ఛైర్మన్ విఠల్ రావు, మాజీ నుడా ఛైర్మన్ ప్రభాకర్, రాం కిషన్ రావు, సత్య ప్రకాష్, సుజీత్ సింగ్ ఠాకూర్, చింతకాయల రాజు, పూజ నరేందర్, పోల సుధాకర్, సుంకరి రవి, రాజేశ్వర్ రెడ్డి, శంకర్, వెల్మల్ రాజన్న, మోహన్, రజనీష్, ఫహీమ్ ఖురేష్, శేఖర్ రాజా, మహేష్, నవీన్, సూర్య, సురేష్ సన్నీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# కులగనన నిర్ణయంపై బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ హర్షం



## ఫలించిన బీసీల పోరాటం.. ఇది చారిత్రక సాహసోపేత నిర్ణయం.

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు బీసీల లెక్కలు తేల్చని అంశాన్ని ఒక బీసీ ముద్దుబిడ్డగా, ప్రపంచంలో అతిపెద్ ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి నేతృత్వం వహిస్తున్నటువంటి ప్రధానమంత్రి మోడీ ప్రజల యొక్క సముచిత డిమాండ్ను గ్రహించి పార్లమెంట్లో బిల్లు పెట్టి, ఆమోదింపజేసి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన సందర్భాన్ని పురస్కరించుకొని కులగనన సాధన సమితి పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు, సాధన సమితి జాతీయ కన్వీనర్ బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. మానుకోట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వివిధ బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన పత్రికాసమావేశంలో డాక్టర్ అశోక్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బీసీల లెక్కలు తేల్చాలనే ఏకైక డిమాండ్తో ప్రధానమంత్రి దివ్య సన్నిధికి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని తెలంగాణలో మొదలుపెట్టి, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లతోపాటు ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ప్రత్యక్షంగా తిరుగుతూ, ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉత్తరాలను ప్రజలతో రాపిస్తూ ఇప్పటివరకు 40 లక్షల ఉత్తరాలను చేరవేసిన బీసీ దలపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ పార్లమెంటులో బిల్ ఆమోదింప చేయడం, రాష్ట్రపతి ఆమోదానికి పంపించడం, ప్రతి బీసీ బిడ్డ గర్వించదగ్గ విషయమని, ఇది ఒక సాహసోపేత మైన చారిత్రాత్మక నిర్ణయమ నీ, వీలైనంత తొందరలో జనగణన జరిపి, మాట తప్పకుండా కులగనన చేర్చి బీసీల లెక్కను తేల్చి, బీసీల రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులు సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనువంతు, ఆకుల శ్రీనివాస్, బద్రు నాయక్, కందగట్ల రవీందర్, డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, తుంపెల్ల ప్రసాద్, వ్యాకరణం ప్రవీణ్, నరేష్ ,రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం ఆధ్వర్యంలో ఘనంగా మేడే

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావట్ల సత్యనారాయణ అధ్యక్షతన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ టి ఎన్ టి యు సి జండా ఆవిష్కరణ చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ శ్రామికుల దోపిడీని అరికట్టడం కోసం కార్మికులకు పరిమిత పని గంటల కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన పోరాట ఫలితంగా 8 గంటల పని దినం గా మే ఒకటో తారీఖున ప్రకటించడంతో కార్మిక కర్షక వర్గాలు మే డే ని ఒక పండగ లాగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని రవికుమార్,మరీదు బరకయ్య, బందం రంగయ్య,దుగ్గి భద్రయ్య, సాధినేని సీతారామకృష్ణ, గుడిపూడి వెంకటనారాయణ, చింతల లక్ష్మణ్, ఎస్ కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్పూర్తితో కార్మిక ఉద్యమాలు నిర్మిద్దాం



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

కార్మిక ఉద్యమాలు నిర్మిద్దామని బిక్కనూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ కార్మిక, శ్రామిక, కర్షక సోదరులందరికీ బిక్కనూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానం చేసి మేడే శుభాకాంక్షలు తెలియజేసారు. సంపదకు మూలం కార్మికుల స్వేదం శ్రామిక సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధేయం.శ్రమజీవుల కష్టానికి గుర్తింపు.చెమట చుక్క విలువకు చాటింపు. కార్మిక పోరాటానికి మేలి మలుపు. కుల,మత, ప్రాంత,దేశలకు అతీథంగా ధమ శ్రమతో సమాజని నిర్మించి , ప్రపంచం పురోగతికి బాటలు వేసి కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడిన రోజు మేడే ప్రపంచ కార్మిక ధీనోత్సవం సందర్భంగా కార్మిక ,కర్షక సోదరులందరికీ బిక్కనూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులుశాల్వతో సన్మానం చేసి మేడే శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, బిక్కనూర్ మండల యుత్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్,పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు అందె దయాకర్ రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ తట్టిపాముల లింబాద్రి, సొసైటీ చైర్మన్ గంగాల బూమయ్య, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ మోహన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కల్లూరి సిద్దరాములు, కోటాని స్వామి, నీళ్ల ఆంజనేయులు, యాదగిరి, నాగరాజు తదితరులున్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు

## పలుచోట్ల జెండా ఆవిష్కరణ చేసిన కార్మిక సంఘాలు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



శ్రామికుల దోపిడీని అరికట్టేందుకు, పరిమిత పని గంటల కోసం ఎన్నో రోజుల పోరాటల ఫలితంగా, పోరాటాలలో అసువులు బారిన శ్రామికుల త్యాగానికి సాక్షిగా, కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చిన మే ఒకటో తారీఖున జరుపుకునే మేడేను కార్మిక కర్షక శ్రామిక వర్గాలు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నాయి. సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు కన్వీనర్ బోయినపల్లి వీరబాబు,భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద నిర్మాణరంగం కార్యదర్శి ఎస్కె బుజ్జి మేస్త్రి,జగ్గయ్యపేట ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మోదుగు సుధాకర్, బోనకల్ గ్రామంలో సిపిఎం దిమ్మపై భవన నిర్మాణ కార్మికులు గంగుల శివ, బొడ్రాయి సెంటర్లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం గ్రామ కార్యదర్శి ఉప్పర శీను, ఎస్టీ కాలనీలో భూక్యజాలు, కీర్తిశేషులు పారేపల్లి కొండలు ఇంటి వద్ద గుగులోతు పంతు సిపిఎం మండల కార్యాలయంలో మండల కార్యదర్శి కిలారు సురేష్ జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు,గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు వివిధ రంగాలకు చెందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో సత్తా చాటిన భూక్యా మేఘన

## మేఘన చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

## బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో బోనకల్ మండల కేంద్రానికి చెందిన గిరిజన బిడ్డ భూక్యా మేఘన సత్తా చాటింది. మండల పరిధిలోని చిరునోమల సెంట్ మేరీస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 పార్కులకు గాను 546 మార్కులు సాధించి సత్తా చాటింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన మేఘన తల్లితండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. తమ కూతురికి ఇచ్చిన ప్రోత్సాహంతో చదువుపై మక్కువ చూపుతూ సత్తా చాటి ప్రభంజనం సృష్టించింది. తన కలల సాధన విషయంలో మేఘన విజయం సాధించిది. చదువులో రాత్రింబవళ్లు పడిన కష్టానికి ఆశించిన ఫలితం దక్కింది. జీవితంలో ఏ స్థాయిలో నిలవాలనుకుంటుందో అక్కడికి చేరుకునేందుకు ఈ మార్కులు బలమైన పునాది కానున్నాయి.

### ప్రతిభ చాటిన మేఘన మనోగతం ఆమె మాటల్లో చూద్దాం

అమ్మానాన్న కూలి పనులు చేసుకుంటూ నాకు మంచి ప్రోత్సాహం అందించారని, తల్లి తండ్రి చెప్పిన మాటలను ఏకాగ్రతతో విన్నానని, ఏ రోజు పాటలను ఆ రోజే చదివానని, వాటిని మననం చేసుకోవడంలో బాగా గుర్తుండేవని, నాకు వచ్చిన ఈ మార్కులు ఇంకా తక్కువేనని అయినా సరే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదివిన ఈ మార్కులు నాకు ముందు ముందు విజయానికి తొలిమెట్టని తెలిపింది. సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవడంతో నేను మంచి మార్కులు సాధించగలిగానని, నేను ఇంకా మంచిగా చదివి నా తల్లిదండ్రుల కోరికను నెరవేర్చడమే నా లక్ష్యం అని తెలిపింది. ఇంతటి ఉత్తమ ప్రతిభ కనబరిచిన భూక్యా మేఘనను బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ... మేఘన ముందు ముందు ఇంకా చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బోనకల్ గిరిజన కాలనీకి, బోనకల్ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు మాజీ జడ్పిటిసి బానోతు కొండ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులను కూడా ఎలాంటి కలత చెందవద్దని ముందు ముందు మీరు ఇంకా విజయాలు సాధిస్తారని తెలిపారు. మేఘనను సన్మానించిన వారిలో గుగులోతు శ్రీను, భూక్యా సైదా (గూరా), బోడ కృష్ణ, బానోత్ సాయి తరుణ్, మూడవ పవన్ సాయి, విద్యార్థి మేఘనా తల్లిదండ్రులున్నారు.

# సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి

(మొదటి పేజీ తరువాయి)..

నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలలు, ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరిం చారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుప యోగంగా ఉన్న రెండు మోటార్లకు మరమ్మతులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఉద్దండపూర్ రిజర్వాయర్తో పాటు ఓపెన్ కెనాల్ పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. ఈ విషయమై వనపర్తి నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్తో మంత్రులు చర్చించారు. బచావత్ ట్రిబ్యునల లో ఉమ్మడి రాష్ట్రానికి 811 టీఎంసీలు కేటాయిస్తే.. అందులో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్కు 512 టీఎంసీలు కేటాయిం చారని తెలిపారు. ఈ ఒప్పందం చెల్లదని కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత లిఖితపూ ర్వకంగా వాటర్ బోర్డుకు వివరించినట్టు చెప్పారు. పదేం డ్లలో కృష్ణానది నుంచి ఏపీకి నీటిని తరలిస్తుంటే.. కేసీఆర్ మౌలిక వసతులు ఏర్పాటు చేసి సహకరించారని ఆరోపిం చారు. బీఆర్ఎస్ అసమర్థత వల్ల ఉమ్మడి నల్లగొండ, మహబూబ్నగర్, ఖమ్మం జిల్లాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. కాళేశ్వరంలో లక్షల కోట్ల రూపాయలు పెట్టకుండా.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఉంటే పాలమూరు, నల్లగొండ జిల్లాల భారీ ప్రాజెక్టులు ఇదివరకే పూర్తి అయ్యేవని అన్నారు. పాలమూరు –రంగారెడ్డిలో 25వేల కోట్లు ఖర్చు చేసి ఎకరా భూమికైనా నీరు ఇవ్వలేదన్నారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

(మొదటి పేజీ తరువాయి)..

అలియా భట్, రణ్‌బీర్ కపూర్, చిరంజీవి, నాగార్జున, రాజమౌళి, ఎంఎం కీరవాణి, శ్రీలీల, రజనీకాంత్, మోహన్‌లాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కీరవాణి స్వరకల్పనలో రుగ్వేదంలోని శ్లోకాలతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ గీతాన్ని శ్రేయాఘోషల్, చిత్ర, మంగ్లి, లిక్సిక ఆలపించారు. భానుమతి, గురుదత్, సలీల్ చౌదరిల శతజయంతి సందర్భంగా ఇదే వేదికపై వారి స్టాంపులను ప్రధాని ఆవిష్కరించారు. భానుమతి మనవరాలు మీనాక్షి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతోందని, వేవ్స్ వల్ల ఆరెంజ్ ఎకానమీకి నాంది పడుతుందన్నారు. "సృజనాత్మకతకు కేంద్రంగా వేవ్స్ తయారై.. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి. 1913లో రాజా హరిశ్చంద్ర సినిమాతో మన దేశ ఘనత నలుదిశలకు వ్యాపించింది. ఇటీవల 50 దేశాల గాయకులు 'వైష్ణవ జనతో' గీతాన్ని ఆలపించారు. సృజన ఉన్న యువత దేశానికి అసలుసిసలు ఆస్తి. కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహిస్తాం. క్రియేట్ ఇన్ ఇండియా, క్రియేట్ ఫర్ వరల్డ్"అని పేర్కొన్నారు. "వేవ్స్ అనేది సంస్కృతి, సృజనల అనుసంధానం. సృజనను ప్రోత్సహించేందుకు త్వరలో 'వేవ్స్ అవార్డు'లను ప్రవేశపెడతాం" అన్నారు.

# కేసీఆర్ మాటలు నమ్మి మోసపోకండి

(మొదటి పేజీ తరువాయి)..

వస్తున్న మార్పు లకు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. దేశంలో ఏరాష్ట్రం అమలు చేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నాం. అన్నింటా దేశానికి తెలంగాణ రోల్ మాడల్గా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్‌ను ఆపడం ఎవరి తరం కాదు" అని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డులను అందజేశారు.

# కాంగ్రెసే విలన్

(మొదటి పేజీ తరువాయి)..



చేశారో వివరాలు చెప్పే ప్రయత్నం లేదని, రైతులకు ఎంత మేరకు బోనస్ చెల్లించారో వివరాలే లేవని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎస్‌ఎను పట్టుకుని మూడు సార్లు నివేదికంటూ మాట్లాడుతున్నారని ఎన్‌డిఎస్‌ఎ నివేదిక కాదని ఎన్‌డిఎ రిపోర్ట్ అని అన్నారు. కేసీఆర్ సభకు వచ్చిన ప్రజలను గమనిస్తే ఈ మధ్య కాలంలో హైటెక్ సిటీలో నిర్వహించిన రాహుల్ గాంధీ సభ జరిగిన ప్రాంతం ఎవరికి కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. కాళేశ్వరం, మేడిగ్డను తమకు అప్పగిస్తే మూడు రోజులలో అన్ని ప్రాంతాలకు సాగు నీటిని అందజేస్తామని సవాల్ చేశారు. రేవంత్‌నుకు గుర్తు పెట్టుకుంది లఘుచర్ల బాధితులు, మూసి పరివాహక ప్రాంత నిర్వాసితులు, హైడ్రా బాధితులు, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు పెట్టుకుంటారు కానీ ప్రజలు ఎవరు గుర్తు పెట్టుకోరని వివరించారు. ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటలను ప్రజలంతా స్వాగతించారని, పదవి రాగానే సోనియాని బలి దేవతన్న మాటలు మరిచిపోయావా అని ప్రశ్నించారు. తెలంగాణలో పదవులు అనుభవిస్తూ ఆంధ్రాకు వత్తాసు పాలకడం సిగ్గుచేటని, తెలంగాణ ద్రోహుల కొమ్ముకాసేటోళ్లకు మన అభివృద్ధి పడుతుందనుకోవడం కూడా భ్రమే అని, అధికారం కోసం దిగజారే నైజం రేవంత్ రెడ్డిది అన్నారు. పదేండ్లు మాదే అధికారమన్న వాళ్లకి కేసీఆర్ ఫామ్ హౌజ్ లో ఉంటే భయమెందుకు అని, ఎన్ని రోజులు పదవిలో ఉంటాడో గ్యారెంటీ లేని సీఎం రేవంత్ అని అన్నారు. దమ్ములేక చేతగాక తప్పుడు మాటలతో విమర్శలు చేయడం మానుకొని ప్రజల కోసం పని చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా మాజీ గ్రంధాలయ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999